RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



08 ఏప్రిల్ 2025 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:264

## శాసన మండలి సభ్యులుగా ప్రమాణం చేసిన ఎమ్మెల్సీలు









**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఇటీవల జరిగిన శాసన సభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో శాసన మండలి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యుల శాసన మండలి చైర్మన్ సమక్షంలో ప్రమాణం చేసి ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన శంకర్ నాయక్ కి, అద్దంకి దయాకర్ కి, విజయశాంతి కి మరియు నెల్లికంటి సత్యం ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షులు మహేష్‌కూమార్‌గౌడ్ మంత్రులు శ్రీధర్‌బాబు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉత్తమ్‌కూమార్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

**హెచ్ సి యు విద్యార్థులపై వెంటనే కేసులు ఉపసంహరించండి**

**పోలీసు అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశం**

వార్త 2 లో

## వైభవంగా సీతారాముల కళ్యాణ హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ



**అందోల్ నియోజకవర్గం ఏప్రిల్ 7( ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆదివారంనాడు శ్రీరామ నవమి నీ పురస్కరించుకొని జోగిపేటలోని, ప్రసిద్ధ పబ్బతి హనుమాన్ దేవాలయాన్ని సందర్శించారు,ఈసందర్భంగా, ఆలయంలో ఘనంగా నిర్వహించిన, సీతారామ కళ్యాణ మహోత్సవంలో మంత్రి పాల్గొన్నారు, మంత్రికి ఆలయ అర్చకులు, సాంప్రదాయ బద్ధంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు, పూర్ణకుంభంతో, వేద మంత్రోచ్చారణ నడుమ ఆయనకు సత్కార్యము జరిప్యారు, ఆలయ పరిసర ప్రాంతంలో, భక్తుల సందడి నెలకొంది, ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, శ్రీరాముడి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని అన్నారు, రాముని ధర్మపరాయనత, నిజాయితీ, ప్రజల పట్ల ప్రేమ, భక్తులు జీవితంలో అనుసరించాల్సిన అంశాలు అన్నారు, అలాంటి మహనీయుని కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలం అని అన్నారు, సీతారాముల కళ్యాణం వైభోగంగా సాగింది



ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగాకల్యాణోత్సవన్ని నిర్వహించారు, రామానుజ చార్యుల సాంప్రదాయ ప్రకారం వేదమంత్రాల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణం జరిగింది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకను వీక్షించారు, భక్తులు ఆనందంగా శ్రద్ధగా కళ్యాణం తిలకించి, ఆధ్యాత్మికతను ఆస్వాదించారు కళ్యాణం అనంతరం పూజలు తీర్థప్రసాదాలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు త్రాగునీరు ప్రసాదాల పంపిణీ, క్యూలైన్ వంటి ఏర్పాట్లు చేశారు, స్వామివారి కల్యాణోత్సవంకు భక్తులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు ప్రశంసనీయంగా నిలిచాయి జోగిపేట పబ్బతి హనుమాన్ దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి, రాష్ట్ర మంత్రి హాజరైన నేపథ్యంలో ఈ వేడుకకు మరింత పటిష్టత మహత్యం చేకూరింది, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

## తెలంగాణ యువతను నైపుణ్య మానవ వనరులుగా తీర్చిదిద్దుతాం

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**రంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను అన్ని రంగాల్లో అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులుగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ ఆఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఈఎస్‌ఐసీ)లో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం యూనివర్సిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులకు చిరునామాగా తెలంగాణను మార్చాలనే సంకల్పంతోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ యువతలో ప్రతిభకు కొదవ లేదని... మార్కెట్ అవసరాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ అందిస్తే మరింత మెరుగ్గా తయారవుతారన్నారు. పరిశ్రమలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ... కోర్సుల రూపకల్పనలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న కోర్సులపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థులకు సాఫ్ట్ స్కిల్స్ లో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. కోర్సు పూర్తయ్యే నాటికి అభ్యర్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చి దిద్దాలన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ విద్యా, పరిశోధన, టాస్క్, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ(డీఈఈటీ) తదితర సంస్థలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.



సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డిప్యూటీ సెక్రటరీ భవేష్ మిశ్రా, స్కిల్ యూనివర్సిటీ వీసీ సుబ్బారావు, ఓఎస్డీ చమాన్ మెహతా మరియు డా॥ జి రామేశ్వరరావ్ ,డైరెక్టర్ ఈఎస్‌సీఐ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షింకొవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**కలిసికట్టుగా పోరాడుదాం రాజ్యాంగాన్ని కాపాడుకుందాం**

**డిసిసి అధ్యక్షురాలు కోక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు**








**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 07** : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లక్షెట్టిపేట మండలం లోని పాత కొత్త కొమ్ముగూడెం గ్రామాలలో మున్సిపాలిటీ పలు వార్డ్ లలో జై బాపు.జై భీమ్,జై సంవిధన్, అభియన్,రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిధిగా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు,టీపీసీసీ జనరల్ సెక్రటరీ చిట్ల సత్యనారాయణ పాల్గొనరు,ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు సురేఖ మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత, కలసికట్టుగా పోరాడుదాం.. రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళ్తున్నాము,అని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పింగళి రమేష్, పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణ చందర్ రావు,చింత అశోక్ కుమార్, మాజీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగ భూషణం,జిల్లా ఆర్ టి ఏ మెంబెర్ అంకతి శ్రీనివాస్, జిల్లా యూత్ అధ్యక్షుడు అనిల్, మాజీ ఎంపీటీసీ సందేల సురేష్ మాజీ కౌన్సిలర్ రాందేని వెంకటేష్,సురేష్ నాయక్, బియ్యల తిరుపతి,కంది మోహన్ రాజు,కాంగ్రెస్ నాయకులు అన్నం చిన్నన్న,పెద్ద ఎత్తున్న మండల మున్సిపాలిటీ కార్యకర్తలు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

**గిరిజన బిడ్డ ఇంట్లో భోజనం చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**

వార్త 2 లో

ప్రజాబలం

08 ఏప్రిల్ 2025 మంగళవారం

# వీఆర్ఏల గోడు పట్టించుకోరేం!

గ్రామాలలో ఎంత చిక్కుముడి వున్న భూముల వివరాలు తెలియాలన్నా విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ (వీఆర్ఏ) లకే సాధ్యం. ఏ సర్వే నెంబర్‌లో ఎవరి భూమి ఉంది? ఎక్కడ వుంది? అనే విషయాలు చటుక్కున చెప్పగల సామర్థ్యం వీరి సొంతం. ప్రభుత్వ పెద్దలు, అధికారులు గ్రామ పర్యటనకు వచ్చి ముగించుకుని వెళ్లే వరకూ.. వారికి కావలసిన అన్ని రకాల సేవలు వీరితోనే చేయిస్తారు. అనాథలు చనిపోతే, వారి పంచనామా, అంత్యక్రియలు జరిపించేదీ వీరే. గ్రామాలలో ఎవరికి ఏ అవసరం వచ్చినా మొదట వివరాలు అడిగేది వీఆర్ఎలనే. చాకిరి బారెడు, జీతం మాత్రం గొర్రె తోక లాగా బెత్తెడు. రాష్ట్ర విభజన తర్వాత నేటి వరకు వీఆర్ఏల జీతాలు పెరగలేదు. తాము అధికారంలోకి వస్తే వీఆర్ఏలకు జీతాలు పెంచుతామంటూ టిడిపి, వైసిపి రెండూ పోటీలు పడి వాగ్ధానాలు కురిపించాయి. 2015లో జగన్ మోహన్ రెడ్డి వీఆర్ఎల ధర్నా శిబిరానికి వచ్చి నెలకు రూ.15,000 జీతం ఇస్తామంటూ వాగ్ధానం చేశారు. గద్దెనెక్కారు కానీ, జీతం పెంచింది లేదు. వీఆర్ఏ లకు కరువు భత్యం చెల్లించేవారు. దీనిని జీతంలో కలపడం వల్ల ఐదేళ్ళ కాలంలో జీతం పెరుగుదల కన్పించేది. కానీ, వైసిపి ప్రభుత్వం అప్పటి వరకు వీఆర్ఎలకు ఇస్తున్న డి.ఎ ఎత్తివేసింది. అంతేగాక ఒక్కో వీఆర్ఏ నుండి 14-15 వేల రూపాయలు రికవరీ చేసింది.రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలు 2023-2024లో చేసిన పోరాట ఫలితంగా వైసిపి ప్రభుత్వం రూ.500 డిఏ చెల్లించేలా ఉత్తర్వులు జారీచేసింది. అయితే గతంలోలాగా డిఏ ని జీతంలో కలపక పోవడంతో వీరు జీవితాంతం నష్టపోతున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చాకైనా జీతాలు పెరుగు తాయని, గతంలో లాగా డిఏని జీతంలో కలుపుతారని, ప్రమోషన్లు అమలు చేస్తారని వీఆర్ఏలు ఆశించారు. కానీ, గత 9 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం వీఆర్ఎల సమస్య ఏ ఒక్కటీ పరిష్కరించలేదు. పైగా నిబంధనలకు విరుద్ధమైన డ్యూటీలు వేస్తోంది. అన్నమయ్య జిల్లా మదనపల్లి రెవెన్యూ ఆఫీసులో అగంతకులు ఫైళ్ళు తగులపెట్టడంతో, రికార్డులను కాపాడాలంటూ వీఆర్ఎలకు నిబంధనలకు విరుద్ధంగా నైట్ డ్యూటీలు వేశారు. పురుషులతో పాటు మహిళలకూ నైట్‌డ్యూటీలు వేశారు కాని వారి మాన, ప్రాణాలకు రక్షణ కల్పించే చర్యలు తీసుకోలేదు. దీనికి తోడు ఇసుక అక్రమ రవాణా, బియ్యం అక్రమ తరలింపుల వార్తలు సంచలనంగా మారడంతో వీటి రక్షణ నిమిత్తం వీఆర్ఎలకు సంబంధం లేకపోయినా డ్యూటీలు వేశారు. ఫలితంగా వీఆర్ఎలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పని చేయాల్సి వచ్చింది. ఇదేగాక రీసర్వే పేరుతో మైళ్ల కొద్దీ ఇతర ప్రాంతాలకు వెళ్లి పని చేయాల్సి వచ్చింది. అదనపు పని భారం పెంచినా అందుకు అవసరమైన టిఏ, డిఏ లు గురించి పట్టించుకోలేదు. అదనపు పని భారానికి ఆర్థిక సమస్యలు కూడా తోడవడంతో వీఆర్ఏ ల కుటుంబాలు పస్తులతో గడపాల్సిన స్థితికి నెట్టబడ్డాయి. తమపై మోపిన అదనపు పనిభారాన్ని తగ్గించాలని, నిబంధనలకు విరుద్ధంగా వేసిన నైట్ డ్యూటీలను రద్దు చేయాలని వీఆర్ఎలు.. మంత్రులు, అధికారులకు, ఇతర ప్రజాప్రతినిధులకు విన్నవించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, పోరాటాలు నిర్వహించారు. ప్రభుత్వ పెద్దలలో స్పందన లేకపోవడంతో శాంతియుతంగా 2024 డిసెంబర్ 18వ తేదీన సిసిఎల్ఏ కు సామూహిక రాయబార కార్యక్రమానికి పూనుకున్నారు. ప్రభుత్వం పోలీసు నిర్బంధాన్ని ప్రయోగించినా దానిని అధిగమించి మంగళగిరి సిసిఎల్ఏ ఆఫీసు దగ్గర ధర్నా నిర్వహించారు. రాష్ట్ర వ్యాపిత పోరాట ఫలితంగా మహిళలను నైట్ డ్యూటీల నుండి మినహాయిస్తూ సిసిఎల్ఏ డిసెంబర్ 27న ఉత్తర్వులు జారీ చేశారు. మిగిలిన డిమాండ్ల పైనా ప్రభుత్వానికి సానుకూలంగా ప్రతిపాదనలు పంపించారు. తెలంగాణ ప్రభుత్వం గత మూడేళ్ళుగా వీఆర్ఎలకు పేస్కేల్ జీతాలు చెల్లిస్తున్నది. ఇంకో 3 వేల మంది నామినీలకు పేస్కేల్ జీతాల కోసం అక్కడ పోరాటం జరుగుతోంది. మన రాష్ట్రంలో కూడా వీఆర్ఎలకు పేస్కేల్ జీతాలు చెల్లించాలని కోరుతుంటే ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయి. దశాబ్దాలుగా పని చేస్తున్న నామినీలను వీఆర్ఎలుగా గుర్తించడం లేదు. రాష్ట్ర వ్యాపితంగా ఏళ్ళ తరబడి ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్‌మెన్, రికార్డు అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయడంలేదు. దీనివల్ల ఈ పోస్టులకు అర్హులైన వీఆర్ఎలు వయోపరిమితి దాటిపోయి, తమకు అన్యాయం జరుగుతోందని ఆందోళన చెందుతున్నా పాలకులు స్పందించడంలేదు. పాలకులు మారుతున్నారే తప్ప వీఆర్ఎల జీవితాలలో మార్పు రావడంలేదు. సిఐటియు అండతో నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (గ్రామ సేవకుల సంఘం) వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, రెవెన్యూ మంత్రికి పలుమార్లు రాయబారాలు నిర్వహించింది. ప్రభుత్వంలో చలనం లేదు. ఈ నేపథ్యంలో వీఆర్ఎలు మరో పోరాటానికి సన్నద్ధమవుతున్నారు. తమ న్యాయమైన పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతునిచ్చి తోడ్పడాలని వారు కోరుకుంటున్నారు.

# గిరిజన బిడ్డ ఇంట్లో భోజనం చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

పేదవారికి కడుపునిండా సన్న బియ్యంతో భోజనం అందించడమే కాంగ్రెస్ లక్ష్యం.

తండావాసులతో సరదాగా నృత్యాలు చేసిన విప్ ఆది.





**వేములవాడ/ కోనరావుపేట, ( ప్రజాబలం ),** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నిరుపేదలు సన్న బియ్యంతో అన్నం తినాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామం జె సేవాలాల్ తండాలో గిరిజన బిడ్డ ఇస్లావత్ మధుకర్ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా సహపంక్తి భోజనం చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యం ఎలా ఉన్నాయి అంటూ కుటుంబ సభ్యులను, తండవాసులను ప్రభుత్వ విప్ అడిగి తెలుసుకున్నారు.

దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు అసలు వాటిని తీసుకునేందుకు ఆసక్తి చూపే వాళ్ళం కాదని, ఇప్పుడు సన్న బియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉందని, తండావాసులు సంతోషం వ్యక్తం చేశారు.

తండా పరిధిలో ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందించిన మంచినీరు ఇప్పటికీ తాగుతున్నామని తండావాసులు తెలిపారు. తామంతా ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం తండావాసులతో సరదాగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నృత్యం చేసి తండావాసులను అలరించారు.

# వరిధాన్యం కొనుగోలు కొరకు ముందస్తు ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07** : ప్రభుత్వ ఆదేశాల మేరకు వరిధాన్యం కొనుగోలు కొరకు రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్,జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి జిల్లా గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాలు, వ్యవసాయ,సహకార, రవాణా, మార్కెటింగ్ శాఖల అధికారులు, మెప్మా అధికారులతో కలిసి యాసంగి 2024-25 వరిధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి నాణ్యమైన వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. యాసంగి 2024-25 సంవత్సరానికి గాను గ్రేడ్ ఎ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వేసవి అయినందున నీడ,త్రాగునీరు ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు ఓ. ఆర్.ఎస్.,మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. తూకము చేయడానికి వినియోగించే కాంటా,బాట్లు,తేమ శాతాన్ని పరిశీలించే మాయిశ్చర్ మీటర్,ప్యాడీ క్లీనర్లు,డిజిటల్ మైక్రో మీటర్, గన్నీ సంచులు సమకూర్చుకోవాలని, అకాల వర్షాల నుండి ధాన్యాన్ని రక్షించుకోవడానికి అవసరమైన టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో కనీసం 25 టార్పాలిన్లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ధాన్యం తూకం చేయడానికి ముందే సంబంధిత రైతు వద్ద నుండి కూపన్,బ్యాంక్ పాస్ పుస్తకం,ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం నకలు ప్రతులను తీసుకోవాలని,ఇట్టి వివరాలను ట్యాబ్లలో నమోదు చేసి ధాన్యం కొనుగోలు చేసి రశీదు జారీ చేయాలని తెలిపారు. సన్నరకం, దొడ్డురకం ధాన్యాన్ని వేర్వేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేయాలని తెలిపారు. కేంద్రానికి వచ్చిన గన్నీ సంచులను సరి చూసుకొని రిజిస్టర్లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. వరిధాన్యం కొనుగోలు వివరాలను ప్రతి రోజు ట్యాబ్లలో తప్పనిసరిగా నమోదు చేయాలని, నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. సన్నరకం ధాన్యం నిల్వ చేసే గోనె సంచులను ఎర్ర రంగు దారంతో,దొడ్డురకం ధాన్యం నిల్వ చేసే గోనె సంచులను ఆకుపచ్చ రకం దారంతో కుట్టువేయాలని, సన్నరకం ధాన్యం నింపే గోనె సంచులను 'ఎస్' అని ముద్రించడంతో పాటు కొనుగోలు కేంద్రం కోడ్ వ్రాయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు నీరు నిల్వ లేని ఎత్తైన ప్రదేశాలలో వాహన రాకపోకలకు అనువుగా ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో కేంద్రం పేరు,కోడ్, మద్దతు ధర, నాణ్యత ప్రమాణాలతో కూడిన ప్లెక్సీ ఏర్పాటు చేయాలని తెలిపారు.రైతులు కల్లాలలో ధాన్యాన్ని ఆరబెట్టి తప్ప,తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనల ప్రకారం పరిశీలించుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కౌలు రైతులు పట్టేదారుతో కలిసి సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారి వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాతనే కొనుగోలు కేంద్రాలకు రావాలని తెలిపారు.

కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు ప్రక్రియకు కావలసిన తూకం యంత్రాలు,తేమ శాతం మీటర్లు, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లను తీసుకోవాలని,వ్యవసాయ శాఖ పరిధిలో సన్నరకం, దొడ్డురకం గుర్తించి ధృవీకరణ పత్రం అందించాలని, పంట కోత సమయంలో హార్వెస్టర్ నియంత్రణ వ్యవసాయ విస్తరణ అధికారులు చేపట్టడంతో పాటు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తూనికలు, కొలతల శాఖ ద్వారా పరీక్షించబడి ధృవీకరించబడిన తూకం యంత్రాలను మాత్రమే కొనుగోలు ప్రక్రియలో వినియోగించాలని, కొనుగోలు కేంద్రాలలో మాన్యువల్ తూకం జరుగకుండా డిజిటల్ తూకం యంత్రాల ద్వారా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఐ.కె.పి.ఆధ్వర్యంలో 104 దొడ్డురకం,90 సన్నరకం కొనుగోలు కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా 80 దొడ్డురకం,39 సన్నరకం, మెప్మా ఆధ్వర్యంలో 4 దొడ్డురకం, 2 సన్నరకం కొనుగోలు కేంద్రాలతో మొత్తం 319 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. బ్యాంక్ గ్యారంటీ ఇచ్చిన వారికి, సి.ఎం.ఆర్. డెలివరీ సకాలంలో చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం కేటాయింపు జరుగుతుందని తెలిపారు. గన్నీ సంచుల నిర్వహణ పక్కదారి పట్టకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు, ఎ.పి.ఎం.లు, సి.సి.లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శులు,పర్యవేక్షక అధికారులు,రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హెచ్ సి యు విద్యార్థులపై వెంటనే కేసులు ఉపసంహరించండి

## పోలీసు అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఏప్రిల్ 7 హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హెచ్ సి యు టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్ తో సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి చర్చల తదుపరి డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. జ్యూడిషియల్ రిమాండ్ లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల ఉపసంహరణ క్రమంలో ఎటువంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయవలసిందిగా న్యాయశాఖ అధికారులను ఆదేశించారు.

# యువత స్టాక్‌మార్కెట్ల కు దూరంగా ఉండాలి: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, యువత స్టాక్‌మార్కెట్ల కు దూరంగా ఉండాలి రాహుల్ గాంధీస్టాక్‌మార్కెట్ల.పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సోమవారం కీలక వ్యాఖ్యలు చేశారు. యువత స్టాక్‌మార్కెట్లకు దూరంగా ఉండాలని రాహుల్ గాంధీ సూచించారు. స్టాక్ మార్కెట్ల నుంచి డబ్బులు సంపాదించడం భ్రమ అని ఆయన పేర్కొన్నారు. దేశ జనాభాలో కేవలం ఒక శాతం మాత్రమే స్టాక్‌మార్కెట్లలో పెట్టుబడులు పెడుతున్నారని రాహుల్ అన్నారు. ప్రస్తుత సమయంలో స్టాక్‌మార్కెట్లకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని రాహుల్ తెలిపారు

## సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద 24 గంటలు నేతన్నల దీక్ష



రాజన్న సిరిసిల్ల జిల్లా ,ఏప్రిల్ – 7 (ప్రజా బలం ప్రతినిధి)సిరిసిల్లలో ప్రభుత్వ చీరలకు సంబంధించి పవర్లూమ్ , వార్పిన్ , వైపని కార్మికులకు మెరుగైన వేతనాలు వచ్చే విధంగా ప్రభుత్వమే కూలి నిర్ణయించి ఇతర సమస్యలు పరిష్కరించాలని ఏప్రిల్ 1 నుండి చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా ఈరోజు సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద 24 గంటలు నేతన్నల దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్.. టీ. స్కైలాబ్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిరిసిల్లలో నేతన్నలు గత 7 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న కూడా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని మండి పడ్డారు నేతన్నలు చేస్తున్న సమ్మె పోరాటానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు.సిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్యల నేపథ్యంలో ఉపాధి కల్పించి మెరుగైన వేతనాలు అందించాలని సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన అనేక ఆందోళన పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి బతుకమ్మ చీరల స్థానంలో మహిళా స్వశక్తి సంఘాల చీరల ఆర్డర్ ను ఇవ్వడం జరిగిందని యజమానులకు కూలి నిర్ణయించి కార్మికులకు కూలి నిర్ణయించకుండా అన్యాయం చేయడం సరికాదన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు సిరిసిల్లలో నేతన్నలను అన్ని విధాల ఆదుకుంటామని చెప్పి 15 నెలలు అవుతున్న ఏదిశగా చర్యలు చేపట్టడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం , చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే స్పందించి సిరిసిల్లాలో నేతన్నల సమస్యలు , డిమాండ్లను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని లేకుంటే ఆందోళన పోరాటాలను తీవ్రతరం చేస్తామని అన్నారు.స్థానిక పార్లమెంటు సభ్యులుగా ప్రాతినిధ్యం వహిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా కొనసాగుతున్న బండి సంజయ్ సిరిసిల్లలో నేతన్నల సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు బండి సంజయ్ మత విద్వేషాలు రెచ్చగొట్టడమే తప్ప కార్మికుల సమస్యలు పట్టవా అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం , ప్రధానమంత్రి మోడీతో మాట్లాడి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి , నేతన్నల ఉపాధి , సంక్షేమం కోసం పనిచేయాలని హితవు పలికారు.ఈరోజు 24 గంటల నేతన్నల దీక్షకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు , బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి , పలువురు బి.ఆర్.ఎస్ నాయకులు బీఎస్పీ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరుకాల రమేష్ , వివిధ ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. 24 గంటలు నేతన్న దీక్షలో కోడం రమణ , సిరిమల్ల సత్యం , కుమ్మరి కుంట కిషన్ , నక్క దేవదాస్ , ఉడుత రవి , ఎలిగేటి శ్రీనివాస్ , గుండు రమేష్ , బూట్ల వెంకటేశ్వర్లు , అవధూత హరిదాస్ , బాస శ్రీధర్ , మేకల బాలరాజు , సామల నర్సయ్య, కస్తూరి సతీష్ లు కూర్చున్నారు.

## సోలార్ పవర్, రీజినల్ రింగ్ రోడ్, మూసి పునర్జీవం, విద్య మా ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలు

### సింగపూర్ ప్రతినిధి బృందంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

### తెలంగాణతో ఆర్థిక సంబంధాల బలోపేతంపై ఆసక్తి: కాన్సుల్ జనరల్ ఎడ్గర్ పాంగ్

హైదరాబాద్ ఏప్రిల్ 7 గ్రీన్ పవర్ , రీజనల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవం, విద్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య రంగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సింగపూర్ కాన్సుల్ జనరల్ ప్రతినిధి బృందంతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సింగపూర్ కాన్సల్ జనరల్ ఎడ్గర్ పాంగ్ మాట్లాడుతూ తెలంగాణతో ఆర్థిక సంబంధాలు బలోపేతం చేసుకునేందుకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని, డిప్యూటీ సీఎం సహకారం, సందేశం కావాలంటూ పాంగ్ కోరారు. గ్రీన్ ఎనర్జీ , రీజినల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవనం, విద్య తమ ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలని ఈ రంగాల్లో సింగపూర్ సంస్థలతో కలిసి పని చేసే అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్త గ్రీన్ పవర్ పాలసీలో భాగంగా సోలార్, హైడ్రో, పంపుడ్ స్టోరేజీ విభాగాలపై దృష్టి పెట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్టు సింగపూర్ ప్రతినిధి బృందానికి వివరించారు. మొదటి దశలో 6,00 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు విడుదల చేశామని, ప్రతి పాఠశాలను 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నాము ఇది రాష్ట్ర ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్టు అని వివరించారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామానికి చెందిన జాడి శ్రీనివాస్ తన తండ్రి పేరిట నస్పూర్ శివారులో భూమి ఉందని, ఆయన మరణించినందున అట్టి భూమిని తన తల్లి పేరిట విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.జన్నారం మండలం కామన్పల్లి గ్రామానికి చెందిన నీల సత్తవ్వ తాను ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నానని, చిరునామాలో గ్రామం పేరు పొరపాటున కవ్వాల్గా నమోదు అయిందని, ఈ తప్పును సవరించి తనకు రుణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం నంనూర్ గ్రామానికి చెందిన మేకల గట్టయ్య తాను గత 50 సంవత్సరాలుగా తన సొంత భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నానని, ఇట్టి భూమికి తనకు పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం అక్కలపల్లి గ్రామానికి చెందిన చాపిడి అర్జయ్య తనకు గల భూమిని తన నలుగురు కుమార్తెలకు రిజిస్ట్రేషన్ దస్తావేజుల ద్వారా దానంగా ఇచ్చానని, వారి వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వారికి పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.బహుజన్ ముక్తి పార్టీ ప్రతినిధి మొయ్యి వేణుగోపాల్ తన దరఖాస్తులో జిల్లాలోని మందమర్రి శివారులో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని,ఈ విషయపై విచారించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరారు. మంచిర్యాల పట్టణం రాంనగర్ ప్రాంతానికి చెందిన ఇప్పల లచ్చయ్య తన భార్యకు వైద్య సేవల నిమిత్తం చెల్లించిన నగదును ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు చెందిన పుల్లూరి సుధాకర్ తమ వార్డులో చేపట్టిన వరద నీటి కాలువ, మురుగ కాలువల నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన మురిమడుగుల ఇమ్మాన్యుయేల్ తనకు గల భూమి నిషేధిత జాబితాలో నమోదు అయిందని, తొలగించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.లక్షెట్టిపేట మండలం హన్మంతపల్లి గ్రామానికి చెందిన గుమ్ముల రాజేశ్వరి తన భర్త గల్ఫ్ దేశానికి ఉపాధి కోసం వెళ్ళి అకస్మాత్తుగా మృతి చెందాడని,జి.ఓ. ప్రకారం పరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తెలంగాణ ఎరుకల ప్రజా సమితి ప్రతినిధులు తమ దరఖాస్తులో ఎరుకుల కులస్తులకు ఎస్.సి., ఎస్.టి. మానిటరింగ్ కమిటీలో చోటు కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# వ్యాధులకు మూలం పోషకాహార లోపం

ఈరోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషం చాలు, కాని ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృథా చేస్తారు. దీనికి సంబందించే అంటే ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈరోజున ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆహార దినోత్సవం జరుపు కుంటారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ(ఔనూ), ఇతర సంబంధిత సంస్థల ప్రాయోజకత్వంలో జరుపుకునే ప్రపంచ ఆరోగ్య అవగాహన దినం. 1948లో, ఔనూ మొదటి ప్రపంచ ఆరోగ్య సభను నిర్వహించింది. 1950 నుండి ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 ను జరుపుకోవాలని అసెంబ్లీ నిర్ణయించింది. ఔనూ స్థాపనకు గుర్తుగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుగుతుంది. ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్యానికి ప్రధాన ప్రాముఖ్యత ఉన్న అంశంపై ప్రపంచవ్యాప్త దృష్టిని ఆకర్షించేటట్లు ఈ సంస్థ చూస్తుంది. ప్రతి ఏటా 150 కంటే ఎక్కువ దేశాలలో ఆహార దినం పాటిస్తున్నారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఏసీ గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా... కడుపు నింపు కోవడానికే. కోటి విద్యలు కూటి కోరకే... అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకుంటే... ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగు తామనో, లావు అయి పోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్తలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురు కుంటున్న వారు చాలా మంది ఉన్నారు. ఈ రోజు ప్రపంచ ఆహార దినోత్సవం. ఈ సందర్భంగా ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఈ ఆహార దినోత్సవం సందర్భంగా ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలతో పాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదం పప్పు, వాల్ నట్స్ వంటిని ప్రతి రోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చెక్కర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50శాతం కేలరీలు అందిస్తున్న పంటలు 8 రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశెనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగం చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బా పాలను అలవాటు చేస్తే.. అప్పటి నుంచే వారిలో పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతో పాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గుచూపడం... ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటు లోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70 శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాలవల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 75 దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోవే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంట భూములలో పప్పు ధాన్యాలు, తదితర ఆహార ధాన్యాలతో విలసిల్లింది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు, లక్షల, కోట్ల పంచ వర్ష ప్రణాళికలు ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనీర్లు కావటానికి ఉపయోగపడ్డాయి తప్ప, సగటు మనిషి ఆకలి తీర్చటంలో విఫలమయ్యాయి. దేశ స్థూల జాతీయాదాయం చూపి చంకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతో పాటు, జాతులకు ఆహార భద్రత కల్పించటంలో విఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడి ఆహార భద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహావృక్షాలై పాలకుల ప్రజాస్వామ్య వ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవటంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకు పోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లో కాకుండా ఆచరణతో కూడిన ఆహార భద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు,జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.

# స్వతంత్ర భావుకుడు శంకరంబాడి

శంకరంబాడి సుందరాచారి (ఆగష్టు 10, 1914 – ఏప్రిల్ 8, 1977) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతమైన మా తెలుగు తల్లికి మల్లె పూదండ రచయిత.శంకరంబాడి సుందరాచారిని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయము ప్రసన్న కవి అని గౌరవించింది. ఆయనను సుందరకవి, భావకవి అనీ, అహంభావకవి అనీ కూడా అనేవారు.సుందరాచారి, 1914 ఆగష్టు 10 న తిరుపతిలో జన్మించాడు. అతని మాతృభాష తమిళం. మదనపల్లెలో బిసెంట్ థియొసాఫికల్ కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు చదివాడు. చిన్నతనం నుండే ఆయన స్వతంత్ర భావాలు కలిగి ఉండేవాడు. సనాతన సంప్రదాయాలను వ్యతిరేకించే వాడు.కన్న తండ్రి మందలిస్తే, కోపం తెచ్చుకుని, పంతానికి పోయి, ఇంటి నుండి బయటికి వెళ్ళి పోయాడు. భుక్తి కొరకు ఎన్నో పనులు చేసాడు. తిరుపతిలో హోటలు సర్వరుగా పనిచేసాడు. రైల్వే స్టేషనులో కూలీగా కూడా పనిచేసాడు. ఆంధ్ర పత్రికలో అచ్చుదోషాలు దిద్దేవాడిగా, ఉపాధ్యాయుడిగా, పాఠశాల పర్యవేక్షకుడిగా ఎన్నో వైవిధ్య భరితమైన పనులు చేసాడాయన. అమితమైన ఆత్మవిశ్వాసం ఆయన సొంతం. ఒకసారి ఏదైనా పని వెతుక్కుందామని మద్రాసు వెళ్ళాడు. ఆంధ్ర పత్రిక ఆఫీసుకు వెళ్ళి పని కావాలని అడిగాడు. దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వర రావు పంతులు "నీకు తెలుగు వచ్చా" అని అడిగాడు. దానికి సమాధానంగా "మీకు తెలుగు రాదా" అని అడిగాడు. నివ్వెర పోయిన పంతులుతో నేనిప్పటి వరకు తెలుగు లోనే కదా మాట్లాడాను, అందుకే మీ ప్రశ్నకు సమాధానం ఎలా ఇవ్వాలో తెలియ లేదు అని అన్నాడు. ఆంధ్ర పత్రికలో ఉద్యోగం చేస్తుండగా, ఒక ప్రముఖునిపై పద్యం వ్రాయవలసి వచ్చింది. నేను వ్యక్తులపై పద్యాలు వ్రాయను అని భీష్మించుకుని, దాని కోసం ఆ ఉద్యోగాన్ని కూడా వదులుకున్నాడు సుందరాచారి. తరువాత విద్యాశాఖలో పాఠశాల పర్యవేక్షకుడిగా పనిచేసాడు. నందనూరులో ఉండగా ఒకసారి పాఠశాల సంచాలకుడు వచ్చాడు. ఆ సంచాలకుడు సుందరాచారిని బంట్రోతుగాను, బంట్రోతును సుందరాచారిగాను పొరబడ్డాడు. దానికి కోపగించి, సుందరాచారి ఆ ఉద్యోగానికి తక్షణమే రాజీనామా చేసాడు. ప్రేమించి పెళ్ళి చేసుకున్న భార్య వేదమ్మాళ్ మనో వ్యాధిగ్రస్తురాలైన కారణంగా ఆయన వేదన చెంది, జీవిత చరమాంకంలో ఒక రకమైన నిర్లిప్త జీవితం గడిపాడు. తాగుడుకు అలవాటు పడ్డాడు. సుందరాచారి 1977 ఏప్రిల్ 8 న తిరుపతి, గంగుంద్ర మండపం వీధిలో నివాస ముంటున్న ఇంట్లో మరణించాడు. 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తిరుపతి పట్టణం తిరుచానూరు రోడ్డులోని అన్నపూర్ణేశ్వరి సర్కిల్‌లో సుందరాచారి జ్ఞాపకార్థం, ఆయన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆయన పట్ల కృతజ్ఞతాసూచకంగా విగ్రహం దగ్గర ధ్వనివర్ధకం ద్వారా నిరంతరం మా తెలుగు తల్లికీ పాట నిరంతరంగా ధ్వనించే ఏర్పాటు చేసింది. మహాత్మా గాంధీ హత్య జరిగినపుడు ఆవేదన చెంది, బలిదానం అనే కావ్యం వ్రాసాడు. ఆ పద్యాలను పాఠశాలలో పిల్లలకు ఆయనే చదివి వినిపించాడట. సుందర రామాయణం అనే పేరుతో రామాయణం రచించాడు. అలాగే సుందర భారతం కూడా వ్రాసాడు. తిరుపతి వేంకటేశ్వర స్వామి పేరు మకుటంగా శ్రీనివాస శతకం రచించాడు. ఇవే కాక జపమాల, బుద్ధగీతి అనే పేరుతో బుద్ధ చరిత్ర కూడా రాసాడు. రవీంద్రుని గీతాంజలిని అనువదించాడు. మూలంలోని భావాన్ని మాత్రమే తీసుకుని, భావం చెడకుండా, తెలుగు నుడికారం పోకుండా చేసిన ఆ స్వతంత్ర అనువాదం బహు ప్రశంసలు పొందింది. ఏకలవ్యుడు అనే ఖండకావ్యం, కెరటాలు అనే గ్రంథం కూడా రచించాడు. సుందర సుధా బిందువులు అనే పేరుతో భావ గీతాలు వ్రాసాడు. జానపద గీతాలు వ్రాసాడు, స్థల పురాణ రచనలు చేసాడు. ఇవే కాక అపవాదు, పేదకవి, నాస్వామి, నేటి కవిత్వము, బలిదానము, కార్వేటి నగరరాజ నీరాజనము మొదలైనవి వీరి ఇతర రచనలు. మహాత్మాగాంధీ, బిల్హణీయం, దీనబంధు అనే సినిమాలకు పాటలు కూడా వ్రాసాడు. దీనబంధు సినిమాలో నటించాడు కూడా. సుందరాచారి "మా తెలుగు తల్లికి" గీతాన్ని 1942లో దీనబంధు సినిమా కోసం రచించాడు. కానీ ఆ చిత్ర నిర్మాతకు యుగళ గీతంగా వాడడానికి నచ్చక పోవటం వల్ల ఆ సినిమాలో చేర్చలేదు. టంగుటూరి సూర్యకుమారి గ్రామఫోన్ రికార్డు కోసం ఆ పాటను మధురంగా పాడిన తరువాతనే ఆ గీతానికి గుర్తింపు లభించింది. ఒకసారి ఢిల్లీ వెళ్ళి అక్కడ నెహ్రూను కలిసాడు. తాను రచించిన బుద్ధ చరిత్ర లోని ఒక పద్యాన్ని ఇంగ్లీషులోకి అనువదించి ఆయనకు వినిపించాడు. నెహ్రూ ముగ్ధుడై ఆయనను మెచ్చుకుని 500 రూపాయలు బహూకరించాడు. సుందరాచారి గురించి పలువురి అభిప్రాయాలు ఇలా ఉన్నాయి... శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి ... మృదువైన పదములు, మధురమైన శైలి, మంచి కల్పన కలిగి వీరి కవిత్వము అనందము నాపాదించకలిగి ఉంది. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ... తెలుగు పలుకు, కవితాశక్తి, సౌకుమార్యము, ఈమూడు గుణములు మూటకట్టి వీరు పొత్తములను రచించు చున్నట్లున్నది. ఈ యుగములో వీరిదొక ప్రత్యేక వాఙ్మయముగా ఏర్పాటు కాబోవు చున్నట్లున్నది. వీరిశైలి సంస్కృత సమాసముల నుండియు, మారుమూల పదముల నుండియు విడివడి సరళమైనది. గడియారం వేంకటశేష శాస్త్రి ...ఈతని శైలి మిక్కిలి సరళమైనది. భాష సుగమనమైనది. ధార సహజమైనది. పోకడలు, ఎత్తుగడలు, అలంకారములు చమత్కారములు, మున్నగు ప్రసాధనము లన్నియు సుమచిత సన్నివేశములే భావ శ్రుతిలో మేళవించినవి. శ్రీరాయప్రోలు సుబ్బారావు... సుందరాచారి గారి సూక్తి ఎంత తేటగా సూటిగా వినబడుతుందో అంత స్ఫురితంగా సుదూరంగా ధ్వనిస్తుంది. ఇది ఈ కవి రచనలలోని అనన్య విశిష్టత. శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ...తేటగీతుల తెలుగు తీదీపిరుచుల యూట....కొంకుల కొసరుల కాటుపడక సారతరమిది సుందరాచారి కవిత. శంకరంబాడి సుందరాచారి గొప్ప కవి. పద్య కవిత్వం ఆయనకు ప్రీతిపాత్రమైన కవితా ప్రక్రియ.

# పిఠాపురంలో కూటమి కుమ్ములాటలు

కాకినాడ, ఏప్రిల్ 7, పిఠాపురం కూటమి పార్టీల్లో ఏం జరుగుతోంది? డిప్యూటీ సీఎం పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఆ నియోజకవర్గంలో టీడీపీ పట్టు తప్పుతోందా? అక్కడ సోలో పవర్‌గా ఎదగడానికి జనసేన స్కెచ్ గీస్తోందా? అంటే పరిస్థితులు అలాగే కనిపిస్తున్నాయి.. పవన్ కోసం టీడీపీ నేత వర్మ 2024 ఎన్నికల్లో తన సీటు త్యాగం చేసారు. ఆ సమయంలోనే ఎమ్మెల్సీ సీటు పైన హామీ దక్కింది. అయితే, పది నెలలు పూర్తయినా ఎమ్మెల్సీగా అవకాశం రాలేదు. ఇక జనసేన సభలో నాగబాబు చేసిన కామెంట్స్ వర్మ మద్దతు దారులు, టీడీపీ శ్రేణులకు ఆగ్రహం తెప్పించాయి..పిఠాపురంలో వర్మకు చెక్ పెడుతున్నారా? నాగబాబు ఎమ్మెల్సీ హోదాలో పిఠాపురంలో ఎంట్రీ ఇచ్చి హడావుడి చేస్తుండటంతో టీడీపీ కేడర్‌లో ఈ సందేహం మొదలైంది. నాగబాబు పిఠాపురంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అన్నా క్యాంటీన్ ను ప్రారంభించారు. పవన్ కోసం సీటు త్యాగం చేసిన వర్మకు ప్రాధాన్యత లేకుండా జనసేన నేతలు వ్యవహరిస్తున్న తీరు వర్మ టీడీపీ కేడర్ కు నచ్చటం లేదంట. దీంతో, పార్టీకి అనుకూలంగా కాకుండా జై వర్మ అంటూ స్లోగన్స్ ఇచ్చారు. నాగబాబు పర్యటన సమయంలో వర్మ మద్దతు దారుల నినాదాలకు కౌంటర్‌గా జనసేన కేడర్ జై జనసేన అంటూ నినాదాలు చేసారు. పిఠాపురం కేంద్రంగా రోజు రోజుకీ ముదురుతున్న ఈ వివాదం ఇప్పుడు రెండు పార్టీల శ్రేణులకు అంతు పట్టకుండా తయారైందంట.ఇటీవల పిఠాపురంలో జనసేన ప్లీనరీ వేదికగా నాగబాబు చేసిన వ్యాఖ్యలతో రెండు పార్టీ శ్రేణుల మధ్య గ్యాప్ మరింత పెరిగింది. వర్మకు ఎమ్మెల్సీ ఇవ్వకుండా పవన్ సోదరుడు నాగబాబుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వటం.. మంత్రిగానూ ఛాన్స్ ఇవ్వాలని నిర్ణయించటం టీడీపీ కేడర్ కు ఆగ్రహం తెప్పిస్తోంది. పిఠాపురంలో పవన్ గెలుపులో వర్మ కీలక పాత్ర పోషించారు.ఎన్నికల తరువాత క్రమేణా వర్మ ? జనసేన శ్రేణుల మధ్య గ్యాప్ పెరుగుతోంది. స్వల్ప ఘర్షణలు చోటు చేసుకున్నాయి. జనసేన ప్లీనరీ వేదికగా నాగబాబు ఎవరైనా పవన్ విజయం వెనుక ఉన్నామని భ్రమ పడితే అది వారి ఖర్మ అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల పైన టీడీపీ శ్రేణులు మండిపడుతున్నాయి.ఇటీవల పిఠాపురం జనసేన నియోజకవర్గ ఇంఛార్జ్‌తో టీడీపీ శ్రేణులు వాగ్వాదానికి దిగారు. వర్మకు ప్రాధాన్యత ఇవ్వకపోవటంపైన నిలదీసిన కార్యకర్తలు.. వర్మ చెబితేనే పవన్‌కు ఓటు వేసామని తేల్చి చెప్పారు. ఆ క్రమంలో వర్మ ను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలంటూ స్థానికులు కోరుతున్న విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు ఎమ్మెల్సీ హోదాలో నాగబాబు రెండు రోజుల పాటు పిఠాపురంలో పర్యటనకు వచ్చారు. నియోజకవర్గం పెత్తనం తన సోదరుడు చేతిలో పెట్టేలా పవన్ డిసైడ్ అయినట్లు చెబుతున్నారు.ఇక నుంచి పిఠాపురం బాధ్యతలు నాగబాబు చూస్తారని జనసేన వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ఆ సెగ్మెంట్లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, నూతన నిర్మాణాలను నాగబాబు చేతుల మీదుగా ప్రారంభిస్తున్నారు. త్వరలోనే నాగబాబు మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. నాగబాబు ఎంట్రీతో నియోజకవర్గంలో రెండు పార్టీల కేడర్ మధ్య గ్యాప్ స్పష్టంగా కనిపించింది. జనసైనికులు పార్టీ నినాదాలతో హోరెత్తిస్తే, టీడీపీ శ్రేణులు వర్మ అనుకూల నినాదాలతో మోత మోగిస్తున్నాయి. ఆ క్రమంలో పిఠాపురం కేంద్రంగా వర్మ లక్ష్యంగా చోటు చేసుకునే రాజకీయంగా పై ఉత్కంఠ కొనసాగుతోంది.

**టీడీపీ నేతలపై కేసులు**

అలజడి జరిగింది నాగబాబు పర్యటనలోనే అయినా, టీడీపీ నేతలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది మాత్రం ఆయన కాదు. అయితే ఫిర్యాదు చేసిన జనసేన నేత పేరు కూడా నాగబాబే కావడంతో అత్యుత్సాహంతో కథనాలు వండి వారుస్తోంది. టీడీపీ నేతలపై పోలీసులకు ఫిర్యాదు అందింది వాస్తవమే, అయితే ఫిర్యాదు చేసింది ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కాదు, మొయిళ్ల నాగబాబు. ఆయన కూడా జనసేన నాయకుడే. ఆయన ఎవరిపై కేసు పెట్టారనేదే ఇప్పుడు అసలు ప్రశ్న. ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు టీడీపీ నేతలేనా, లేక పసుకు కండువాల ముసుగులో ఉన్న అల్లరి మూకలా..? పోలీస్ విచారణలో తేలాల్సి ఉందినాగబాబు పిఠాపురం పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రత్యేకంగా సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి ధన్యవాదాలు చెబుతూ ఓ ప్రెస్ నోట్ విడుదల చేశారు. తన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు స్థానిక జనసేన నేతలకు కూడా థ్యాంక్స్ చెప్పారు. అయితే టీడీపీ నేతలు రచ్చ చేయడంపై ఆయన ఎక్కడా పెదవి విప్పలేదు. నాగబాబు పిఠాపురం పర్యటనలో తనను అడ్డుకుని మోటార్ సైకిల్ అద్దాలు పగలగొట్టారని జనసేన నేత మొయిళ్ల నాగబాబు పోలీసులకు ఫిర్యాదు చేయడం విశేషం. తన విధులకు ఆటంకం కలిగించారంటూ పిఠాపురం అడిషనల్ ఎస్సై జానీ భాషా కూడా మరో ఫిర్యాదు చేశారు. ఈ రెండు ఫిర్యాదులపై గొల్లప్రోలు పోలీసులు రెండు వేర్వేరు కేసులు నమోదు చేయడం విశేషం.పిఠాపురం వ్యవహారం రెండు పార్టీల అధిష్టానాల వద్దకు వెళ్లింది. ప్రస్తుతానికి ఈ వ్యవహారంపై అధినేతలిద్దరూ సైలెంట్ గానే ఉన్నారు. నాగబాబు తొలి పర్యటనే ఇలా జరగడంతో అటు జనసేన నేతలు కూడా గుర్రుగా ఉన్నారు. పిఠాపురంలో జనసేనకు పక్కలో బల్లెంలా మారేందుకు టీడీపీ నేత వర్మ శక్తి వంచన లేకుండా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ పదవి వచ్చి ఉంటే వర్మ సైలెంట్ గా ఉండేవారు. కానీ అటు సీటు త్యాగం చేసి, ఇటు పదవి రాకపోవడంతో ఆయన హర్ట్ అయ్యారు. దీంతో పిఠాపురం కాస్త హాట్ సీట్ గా మారింది. ప్రస్తుతానికి కేసుల వరకు వ్యవహారం వచ్చింది. ముందు ముందు ఇంకే జరుగుతుందో చూడాలి.

# ఆక్వారంగం.... సాయం కోసం ఎదురు చూపులు

ఏలూరు, ఏప్రిల్ 7,అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వా రంగానికి అండగా ఏపీ సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. రైతుల పరిస్థితిని వివరిస్తూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు చంద్రబాబు లేఖ రాశారు. ట్రంప్ విధిస్తున్న అడ్డగోలు సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులు మినహాయింపు పొందేలా ప్రయత్నాలు చేసి రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ను కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు.రాష్ట్ర జీడీపీలో ఆక్వా రంగం కీలకమైన భూమిక పోషిస్తోందని, సంక్షోభ సమయంలో ఆక్వా రైతులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. భారత దేశం నుంచి వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై అమెరికా 27శాతం దిగుమతి సుంకం విధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అమెరికాకు 2.55 బిలియన్ డాలర్ల విలువైన సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతయ్యాయి. వీటిలో రొయ్యలే 92శాతం వాటాను కలిగున్నాయి. అమెరికా దేశానికి రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారత దేశంపై 27శాతం దిగుమతి సుంకం కారణంగా ఆక్వా రైతాంగం నష్టపోతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖలో ప్రస్తావించారు.ఇక ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై కేవలం 10శాతం సుంకమే విధించింది అమెరికా. ఇది మన దేశానికి పరోక్షంగా నష్టం చేస్తూ వారికి అనుకూలంగా మారుతుందన్నారు. దీనికి తోడు మన దేశ ఎగుమతిదారులు ఇప్పటికే 5.77 శాతం కౌంటర్ రెయిలింగ్ డ్యూటీ భారాన్ని మోస్తున్నారు. అన్ని సుంకాలను కలుపుకుంటే ఈక్వెడార్, భారత్ దేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20శాతం ఉంటుంది.అమెరికా విధించిన కొత్త సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి వచ్చింది. దీని కారణంగా అమెరికా వెళ్లే అన్ని ఎగుమతులపైన ఈ భారం పడుతుందని అభిప్రాయపడ్డారు చంద్రబాబు. గతంలో వచ్చిన ఆర్డర్స్ కు అనుగుణంగా ఇప్పటికే సేకరించిన ఉత్పత్తులు ప్యాకింగ్ చేయబడి కోల్డ్ స్టోరేజ్ పోట్లలో ఉన్నాయి. కొత్త నిబంధనల వల్ల ఈ ఉత్పత్తులపై సుంకాల భారం పడుతుంది.యూరోపియన్ యూనియన్ లో భారతీయ ఎగుమతిదారులు 50శాతం తనిఖీ రేట్లు, 4 నుంచి 7 శాతం దిగుమతి సుంకంతో సహా నాన్ టారిఫ్ అడ్డంకులు ఎదుర్కొంటున్నారు. కానీ వియత్నం వంటి దేశాలు యూరోపియన్ యూనియన్ తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కింద జీరో డ్యూటీ పొందాయి. ఈ కారణంగా వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్ ను ఆక్రమిస్తున్నాయని తెలిపారు చంద్రబాబు.ఇక వియత్నాం, థాయిలాండ్, జపాన్ దేశాల మార్కెట్లు భారత్ నుంచి సీ ఫుడ్స్ కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేసి అమెరికాకు ఎగుమతి చేస్తాయి. అయితే, ఇప్పుడు అంతిమ ఉత్పత్తులపై విధించిన అధిక ట్యాక్స్ ల కారణంగా ఆ దేశాలు కూడా మనకిచ్చిన ఆర్డర్స్ ను రద్దు చేసుకున్నాయి. ఏపీలో కోల్డ్ స్టోరేజ్ లు కూడా నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంటను ఎక్కడ ఉంచాలో కూడా తెలియడం లేదని గందరగోళమైన పరిస్థితిలో రైతాంగం ఉందని తెలిపారు. మరోవైపు 27శాతం సుంకాల కారణంగా రైతుల నుంచి పంట సేకరించడాన్ని ఎగుమతిదారులు నిలిపేశారు. ఈ పరిణామాలు రాష్ట్ర ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయన్నారు చంద్రబాబు

# గర్భం కాని గర్భం...

# 9 నెలల తర్వాత అసలు రహస్యం

రాజమండ్రి, ఏప్రిల్ 7, అమ్మా.. అనే పిలుపు మహిళల జీవితంలో ఎంతో అమూల్యమైనది. అమ్మతనంతోనే తమ జీవితం పరిపూర్ణమవుతుందని ఎంతో మంది మహిళలు నమ్ముతారు. అయితే, ప్రస్తుతమున్న కాలంలో అమ్మతనం అనేది చాలా మంది మహిళలకు అంత సులువుగా దొరకట్లేదు. సంతానలేమి సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. పెళ్లైన ఎన్నో జంటలు సంతానం కోసం ఏళ్లపాటు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఇదే పరిస్థితి ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలానికి చెందిన ఓ మహిళకు ఎదురైంది. పెండ్లి జరిగి ఏళ్లు గడుస్తున్నా గర్భం దాల్చకపోవటంతో ఇరుగుపొరుగులు, ఇంట్లోవాళ్ల మాటలు భరించలేక ఆ మహిళ ఎవ్వరూ ఊహించని సాహసానికి ఒడిగట్టింది. దీంతో తొమ్మిది నెలలు మానసిక యాతన అనుభవించింది.దేవీపట్నం మండలంకు చెందిన జంటకు పెళ్లి జరిగి తొమ్మిదేళ్లు అయినా సంతానం కలగలేదు. దీంతో మహిళ సంతానలేమి కారణంగా సూటిపోటి మాటలు ఎదర్కోక తప్పలేదు. వారి మాటలను భరించలేక పోయిన మహిళ గర్భం దాల్చానంటూ అందరినీ నమ్మించింది. ప్రతినెలా భర్తతో కలిసి రాజమహేంద్రవరం ఆస్పత్రికి వెళ్లేంది. భర్తను బయటే ఉంచి వైద్యురాలి వద్దకు వెళ్లేది. గర్భం దాల్చడానికి తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి మాట్లాడి వెళ్లిపోతుండేది. భర్తకు, అత్తింటిలోని వారికి మాత్రం వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు చెప్పేది.నెలలు గడుస్తుండటంతో గర్భిణిలా కనిపించేందుకు చీర లోపల ఒత్తుగా దుస్తులు అమర్చుకునేది. తొమ్మిది నెలలు నిండడంతో ఈనెల 3న భర్త, అత్తతో కలిసి రాజమహేంద్రవరం ఆసుపత్రికి ప్రసవం కోసమని వెళ్లింది. అక్కడ ఏం చేయాలో ఆమెకు పాలుపోలేదు. దీంతో ఆ మహిళ మరో కొత్త ప్లాన్ వేసింది. ఆస్పత్రి వద్దకు వెళ్లాక వెంటనే వస్తానని చెప్పి భర్త, అత్తకు దూరంగా వెళ్లింది. ఎంతసేపటికి భార్య రాకపోవటంతో ఆస్పత్రి వద్ద, చుట్టుపక్కల ప్రాంతాల్లో భర్త, అతని తల్లి వెతికారు. ఆచూకీ దొరక్కపోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలించిగా మహిళ ఓ ఆటోలో వెళ్లినట్లు గుర్తించారు. చివరకు కాకినాడలో ఉన్నట్లు తెలుసుకొని భర్త, అత్త అక్కడి వెళ్లి ఆమెను ప్రశ్నించారు. అక్కడ ఆస్పత్రిలో ప్రసవానికి భయపడి వచ్చేశానని.. స్నేహితురాలి సూచనతో ప్రసూతి కోసం కాకినాడ జీజీహెచ్ లో చేరగా, కవలలు జన్మించారని చెప్పింది. కానీ, పుట్టిన వెంటనే ఆ పిల్లలను ఎవరో ఎత్తుకెళ్లారని చెప్పింది. దీంతో అనుమానం వచ్చి పోలీసులు లోతుగా విచారించగా అసలు విషయం బయటకు వచ్చింది.పెండ్లి జరిగి తొమ్మిదేళ్లు అయినా సంతానం లేకపోవటంతో ఇరుగుపొరుగులు, ఇంట్లో వాళ్ల మాటలు భరించలేక గర్భం దాల్చానంటూ మహిళ అబద్ధం ఆడినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అత్తింటివారికి, భర్తతోపాటు సదరు మహిళకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించేశారు. అయితే, గర్భందాల్చకపోయినా లోకం నిందలకు భయపడి గర్భందాల్చినట్లుగా అందరినీ నమ్మించేందుకు ఆ మహిళ తొమ్మిదినెలలు మానసిక యాతన అనుభవించింది.

# పవన్ అలా ముందుకు...

విజయవాడ, ఏప్రిల్ 7, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అయ్యేందుకు బాటలు మెరుగుపర్చుకుంటున్నారు. అన్ని సామాజికవర్గాలను కలుపుకుని వెళుతూ తన లక్ష్యాన్ని ఆయన నిర్దేశించుకున్నట్లే కనపడుతుంది. తనకు ఇంతటి విజయాన్ని అందించిన కాపు సామాజికవర్గంతో పాటు అభిమానుల ఆశలు నీరుగార్చకుండా కొంత ఆలస్యమయినా అనుకున్న టార్గెట్ ను రీచ్ అవ్వడానికి ఒక మార్గాన్ని రూపొందించుకుంటున్నారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. ఇటు కాపు సామాజికవర్గం, అటు కమ్మ సామాజికవర్గంతో పాటు బీసీ ఓటర్లతో పాటు అన్ని వర్గాలను తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నాలు పవన్ కల్యాణ్ చేస్తున్నట్లే కనిపిస్తుంది.ఒకవైపు కేంద్ర ప్రభుత్వం నుంచి ఫుల్లు సపోర్టు పవన్ కల్యాణ్ కు ఉంది. మోదీ నుంచి కింది స్థాయి నేతల వరకూ పవన్ కల్యాణ్ ను అభిమానిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి తక్కువ సార్లు ఢిల్లీకి వెళుతూ వారితో సత్సంబంధాలను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటూ ఫ్యూచర్ లో తనకు అండగా నిలబడేందుకు అన్ని రకాలుగా ఒక్కొక్క మెట్టును పేర్చుకుపోతున్నారు. బీజేపీ కూడా పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రిగా చూడాలని గట్టిగా అనుకుంటుందన్న వార్తలు వస్తున్నాయి. అయితే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాదు. ఇప్పుడు కాకుండా అవసరమైన సమయంలో పవన్ ను సీఎం పదవి ఎక్కించాలన్న ఉద్దేశ్యంతో కమలనాథులున్నారు.పవన్ కల్యాణ్ కూడా నిదానంగా మెట్లను పేర్చుకుపోతున్నారు. పవన్ కల్యాణ్ ఇప్పుడు అందరి మనిషిలా కనిపిస్తున్నారు. ఇటు తెలుగుదేశం పార్టీ క్యాడర్ తో పాటు మిగిలిన సామాజికవర్గాలను కూడా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ ఫ్యూచర్ సీఎంగా అడుగులు వేస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఒకవైపు హిందుత్వాన్ని భుజానకెత్తుకున్నారు. సనాతన ధర్మం పేరుతో పవన్ కల్యాణ్ అటు బీజేపీ మనసును దోచుకోవడమే కాకుండా ఇటు హిందుత్వ నినాదాన్ని అందుకుని తనకంటూ ఒక ప్రత్యేక ఓటు బ్యాంకును ఏర్పాటు చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకున్నా ఆయన గోల్ మాత్రం ముఖ్యమంత్రి పదవి అనేలా వ్యవహార శైలి కనిపిస్తుంది. తాజాగా భద్రాచలం రామయ్య కల్యాణానికి హాజరు కావడం కూడా అందులో భాగమేనంటున్నారు.కమ్మ సామాజికవర్గం కూడా చంద్రబాబు, లోకేశ్ తర్వాత పవన్ కల్యాణ్ ను మాత్రమే ముఖ్యమంత్రిగా కోరుకుంటారు. జగన్ ను ఎట్టిపరిస్థితుల్లో వారు అంగీకరించే పరిస్థితి ఉండదు. ఆర్థికంగా, సామాజికపరంగా, ఎన్ఆర్ఐల నుంచి పారిశ్రామికవేత్తలు, సినీ పెద్దల వరకూ చంద్రబాబు, లోకేశ్ తర్వాత పవన్ కల్యాణ్ కు ముఖ్యమంత్రి పదవి రావాలని కోరుకుంటారు. ఇక ఇటు కాపు సామాజికవర్గం, అటు అభిమానుల బలమైన కోరిక పవన్ సీఎం కావడమే. ఈ నేపథ్యంలోనే పవన్ కల్యాణ్ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. గిరిజనులు, దళితులు, బలహీనవర్గాల ప్రతినిధిగా పవన్ కల్యాణ్ తనను తాను మలచుకుంటూ పోతున్నారు. అయితే సుదీర్ఘ కాలం పాటు వేచి చూసైనా పవన్ కల్యాణ్ తన గోల్ ను చేరే అవకాశాలు మాత్రం లేకపోలేదు.

# వైసీపీ సీఎంగా.. భారతి

విజయవాడ, ఏప్రిల్ 7, వైసీపీ అధినేత జగన్ కు పెద్ద సమస్య వచ్చిపడిందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేసే అవకాశం ఉండకపోవచ్చని అంటున్నారు. ముఖ్యంగా న్యాయవాది, వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సన్నిహితుడిగా ముద్రపడిన ఉండవల్లి అరుణ్ కుమార్ ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎందుకంటే జగన్ పై ఉన్న కేసులు తుది దశకు చేరుకున్నాయి. వీటితో పాటు కొత్త కేసులు కూడా మెడకు చుట్టుకునే అవకాశముంది. 2014 కు ముందు నమోదయిన క్విడ్ ప్రోకో కేసుల్లో ఇంకా తీర్పు వెలువడలేదు. దీంతో పాటు తాజాగా మద్యం కేసు కూడా మెడకు చుట్టుకునే అవకాశముందన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయంగా ఉంది. క్విడ్ ప్రోకో కేసులో జగన్ కు శిక్షపడితే ఇక 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని ఆయన చెబుతున్నారు.ప్రస్తుతం బీజేపీతో సయోధ్యగా కొనసాగిస్తున్నప్పటికీ టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ లు కూడా మోదీ సర్కార్ పై వత్తిడి తెచ్చే అవకాశముంది. ఎందుకంటే గత ఎన్నికలలోనే జగన్ కు నలభై శాతం ఓట్లు వచ్చాయి. ఇప్పటి వరకూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు పర్చకపోవడంతో కూటమి ప్రభుత్వంపై కొంత ప్రజల్లో అసహనం, అసంతృప్తి ఉంది. రానున్న నాలుగేళ్లలో సూపర్ సిక్స్ హామీలు చేసినా సహజంగా అధికారంలో ఉండే ప్రభుత్వ వ్యతిరేకత కొంత మూడు పార్టీలకు ఇబ్బందికరంగా మారుతుంది. జగన్ మాత్రం వచ్చే ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తారు. ఎవరితోనూ పొత్తుకు వెళ్లరు. ఈ విషయంలో మరో అనుమానానికి తావులేదుప్రస్తుతం కూటమిలో ఉన్న మూడు పార్టీలు కలసి పోటీ చేసినా ఏమాత్రం తేడా కొట్టినా ఓట్ల శాతం మారితే సీట్లు కూడా గల్లంతవుతాయి. అందుకే జగన్ పోటీ చేసే అవకాశం కోల్పోతే వైసీపీ నేతలు మానసికంగా సగం అపజయం పాలయినట్లేనన్న లెక్కలో ఉన్నారు. అదే సమయంలో ప్రజలు కూడా జగన్ కాకుంటే మరొకరు ఎవరికైనా ఇంతటి హైప్ లభించే అవకాశం ఉండకపోవచ్చన్న అంచనాలున్నాయి. అందుకే వైఎస్ జగన్ పై గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న క్విడ్ ప్రోకో కేసులలో కనీసం రెండు మూడేళ్లు శిక్షను విధించినా పోటీ చేయడానికి అనర్హత వేటు పడే అవకాశముందని కూడా ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఇప్పటికే ఈ కేసుల విచారణ లో వేగం పుంజుకుందిఈ నేపథ్యంలోనే ఏ మాత్రం జైలుశిక్ష పడితే ఇక జగన్ కు 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండదన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ విశ్లేషణగా ఒక టీవీ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూను బట్టి తెలుస్తోంది. అప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో వైఎస్ భారతిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాల్సి ఉంటుంది. జగన్ ను కట్టడి చేయాలన్నా, వైసీపీ నుంచి ముప్పు తప్పించుకోవాలనుకున్నా జగన్ కు శిక్షపడటం ఒక్కటే మార్గం. శిక్షపడితే ఎవరూ ఏమీ చేయకుండానే జగన్ పార్టీ సులువుగా దెబ్బతినే అవకాశాలున్నాయి. అందుకే ఈ విషయం తెలిసిన కొందరు సీనియర్ నేతలు, జగన్ కు సన్నిహితంగా ఉన్న లీడర్లతో పాటు బంధువులు కూడా పార్టీని వీడి వెళ్లారంటున్నారు. అయితే అది న్యాయస్థానంలో ఉండటంతో మరి జగన్ విషయంలో జరుగుతున్న ఈ ప్రచారం ఎంత వరకూ నిజమవుతుందన్నది చూడాలి.

# 15 తర్వాత అమరావతికి మోడీ...



అమరావతి,ఏప్రిల్ 7, గత టీడీపీ ప్రభుత్వంలో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ప్రధాని మోదీ.. పిడికెడు మట్టి, చెంబుడు నదీ జలాలను తీసుకొచ్చారు. నిధులిస్తారనుకుంటే, నీళ్లు, మట్టి మాత్రమే ఇచ్చారంటూ అప్పట్లో ఓ రేంజ్ లో సెటైర్లు పేలాయి. ఆ తర్వాత టీడీపీ, బీజేపీకి మధ్య వైరం మొదలు కావడంతో ఆ ప్రహసనాన్ని టీడీపీ నేతలే తీవ్రంగా తప్పుబట్టారు. మళ్లీ ఇప్పుడు అదే సీన్ రిపీట్ కాబోతోంది. ఈనెల 3వ వారంలో అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్రమోదీ రాబోతున్నారు. కనీసం ఈసారయినా ఆయన నిధులు తెస్తారా.. అమరావతికి, ఏపీకి ఏదైనా శుభవార్త చెబుతారా అనేది వేచి చూడాలి.ఈనెల మూడో వారం లేదా, నాలుగో వారంలో ప్రధాని మోదీ అమరావతికి వస్తారని తెలుస్తోంది. అధికారికంగా ఈ పర్యటన ఇంకా ఖరారు కాలేదు. అయితే ప్రధాని మోదీ రాక కోసం ప్రభుత్వం ఆర్రెడీ ఏర్పాట్లు చేస్తోంది. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవాన్ని ఆయన చేతుల మీదుగా మొదలు పెట్టడానికి ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ కార్యక్రమానికి లక్షమంది హాజరయ్యేలా, భారీ ఎత్తున ప్రణాళికలు రచిస్తున్నారు. వెలగపూడి సమీపంలో రాష్ట్ర సచివాలయం వెనక ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తారు. 250 ఎకరాల్లో సభ ఏర్పాట్లు చేస్తున్నారు. సభాప్రాంగణానికి చేరుకోడానికి 8 మార్గాలను గుర్తించారు, ఆయా మార్గాలకు ఇన్ చార్జ్ లను నియమించి అన్నీ పక్కాగా జరిగేలా చూస్తున్నారు.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మూడు రాజధానుల కాన్సెప్ట్ పూర్తిగా పక్కనపడిపోయినట్టయింది. ఏపీకి ఏకైక రాజధాని అమరావతి అని తేలిపోయింది. వైసీపీ కూడా మూడు రాజధానుల నిర్ణయాన్ని అటకెక్కించేసిందని అర్థమవుతోంది. ఆ మధ్య శాసన మండలిలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కూడా మూడు రాజధానుల విషయంలో తాము ఆలోచించుకోవాల్సి ఉందన్నారు. అమరావతిని కాదంటే ఫలితం ఎలా ఉంటుందో జగన్ కి తెలిసొచ్చిందని టీడీపీ నేతలు అంటున్నారు. ఒకరకంగా జగన్ కూడా తన మూడు రాజధానుల నిర్ణయాన్ని పక్కనపెట్టేసినట్టేనని తేలిపోయింది. ఈ దశలో అమరావతి నిర్మాణాన్ని తిరిగి భుజానికెత్తుకున్నారు సీఎం చంద్రబాబు. ప్రపంచంలోనే గొప్ప రాజధానిగా అమరావతికి గుర్తింపు తెస్తామంటున్నారు.2014లో తొలిసారి ప్రధాన మంత్రి అయిన తర్వాత ఏపీ రాజధాని అమరావతికి మోదీ శంకుస్థాపన చేశారు. ఉద్దండరాయునిపాలెంలో రాజధాని నగర నిర్మాణానికి 2015 అక్టోబరు 22న విజయదశమి నాడు ఈ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కొంతమేర పనులు జరిగినా అనుకున్న టైమ్ కి అవి పూర్తి కాలేదు. 2019లో ప్రభుత్వం మారడంతో అమరావతి నిర్మాణ పనులు ఆగిపోయాయి. జగన్ మూడు రాజధానుల వ్యూహం తెరపైకి తెచ్చారు. దీంతో అమరావతిని పక్కనపెట్టారు. ఇప్పుడు తిరిగి కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి పనుల్లో పురోగతి కనపడుతోంది. అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి తిరిగి ప్రధాని మోదీనే ఆహ్వానించారు సీఎం చంద్రబాబు. మోదీతో కొత్త నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయిస్తారు.అమరావతి నిర్మాణానికి ఈసారి 15వేల కోట్ల రూపాయలు నిధులిస్తామని కేంద్రం చెప్పింది. ఇందులో కొంత అప్పు, మరికొంత గ్రాంట్ రూపంలో రానుంది. అయితే ఆ అప్పు కూడా తిరిగి చెల్లించే అవసరం లేకుండా కేంద్రం రుణమాఫీ చేస్తుందని రాష్ట్రం ఆశిస్తోంది. ఈ దశలో అమరావతికి వస్తున్న ప్రధాని మోదీ.. మరిన్ని నిధులకు హామీ ఇస్తారేమో చూడాలి. కేంద్రంలో బీజేపీకి పూర్తి స్థాయి మెజార్టీ లేని ఈ సమయంలో కూటమిలో టీడీపీ కీలక భాగస్వామిగా ఉన్న ఈ టైమ్ లో ఏపీకి కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా వరాలు ప్రకటిస్తుందనే అంచనాలున్నాయి.

# ప్రవీణ్ కేసు.. కొత్త మలుపులు..

రాజమండ్రి, విజయవాడ, ఏప్రిల్ 7, పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం విషయంలో క్రమక్రమంగా మీడియా, సోషల్ మీడియా హడావిడి కాస్త తగ్గింది. ఆందోళనకారులు కూడా కాస్త చల్లబడ్డారు. అయితే అప్పటికే జరగాల్సిందందా జరిగిపోయింది. సోషల్ మీడియాలో ఎవరికివారు విశ్లేషకులైపోయారు. అది ప్రమాదం కాదు, హత్యేనంటూ తీర్మానించేశారు. ఆ హత్య ఎలా జరిగిందో కూడా వివరిస్తున్నట్టుగా మాట్లాడారు. ప్రవీణ్ పగడాల సీసీ టీవీ ఫుటేజీలు బయటకొచ్చేంత వరకు మీడియా, సోషల్ మీడియాలో అది ప్రమాదం కాదు, హత్యేనంటూ హోరెత్తిపోయింది. కానీ సీసీ టీవీ ఫుటేజీలు బయటపడిన తర్వాత ఈ కేసులో చిక్కుముడులు ఒక్కొక్కటే వీడుతున్నాయి. పోలీస్ విచారణపై తమకు నమ్మకం ఉందని ఎక్కువగా స్పందించవద్దని కుటుంబ సభ్యులే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వరుస కేసులు నమోదవడం విశేషం.ప్రవీణ్ పగడాల మరణం తర్వాత సోషల్ మీడియాలో హేట్ స్పీచ్ వైరల్ గా మారింది. కొంతమంది తీవ్రంగా స్పందించారు. మతాలను మధ్యలోకి తీసుకొచ్చారు. గతంలో వార్నింగ్ లు ఇచ్చినవారే ఇప్పుడు చంపేసి ఉంటారని అనుమానించారు. సీసీ టీవీ ఫుటేజీలు బయటకొచ్చిన తర్వాత కూడా ఇది ముమ్మాటికీ హత్యనంటూ మాజీ ఎంపీ హర్షకుమార్ చేసిన వ్యాఖ్యల్ని పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. అది హత్యే అయితే అందుకు మీ దగ్గరున్న ఆధారాలు చూపండి అంటూ నోటీసులిచ్చారు. హర్షకుమార్ కూడా తగ్గేది లేదన్నారు. అసలు అది హత్య కాదంటూ మీ దగ్గర ఉన్న ఆధారేంటో చూపెట్టాలన్నారు. తాను రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా వివరాలు రాబడతానని చెబుతున్నారు.హర్షకుమార్ సంగతి పక్కనపెడితే.. క్రిస్టియన్ సామాజిక వర్గం నుంచి కూడా కొంతమంది పాస్టర్లు, ఇతర సంఘాల నేతలు ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన మృతి విషయంలో ఏపీ పోలీసులు నిజాలు దాచిపెడుతున్నారని కూడా ఆరోపించారు. సోషల్ మీడియాలో వీడియోలను పోస్ట్ చేశారు. ఈ ఆరోపణలన్నిటినీ పోలీసులు నిశితంగా గమనించారు. అసత్య ప్రచారం చేయొద్దని, మత విద్వేషాలు రెచ్చగొట్టొద్దని గతంలోనే పోలీసులు విజ్ఞప్తి చేశారు. అయినా కూడా కొంతమంది మరింత దూకుడుగా వ్యవహరించారు. అప్పటికప్పుడు పోలీసులు సంయమనం పాటించారు. ప్రవీణ్ పగడాల మృతిపై ఆందోళనలు కాస్త సద్దుమణిగిన తర్వాత ఆరోపణలు చేసిన వారిపై దృష్టి పెట్టారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన వారిపై కూడా వారు ఫోకస్ పెంచారు. వారందరికీ ఇప్పుడు నోటీసులిస్తున్నారు. ఆయన మృతి విషయంలో ఏమైనా కొత్త విషయాలు తెలిస్తే తమకు సమాచారం అందించాలంటున్నారు. అదే సమయంలో మరింత దూకుడుగా వ్యవహరించి, తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులు కేసులు పెట్టారు.ప్రవీణ్ మరణంపై సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తూ, ప్రజల్ని రెచ్చగొడుతున్నారనే ఆరోపణలపై తాజాగా ఇద్దరిపై కేసులు పెట్టారు పోలీసులు.

తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాకు చెందిన పాస్టర్ అజయ్ పై తూర్పుగోదావరి జిల్లా రాజానగరం పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు. వైసీపీ క్రైస్తవ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు జాన్ బెన్నిలింగంపై కూడా కేసు నమోదైంది.

# ట్రంప్ దూకుడుకు కళ్లెం పడేనా



అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వానికి వ్యతిరేకంగా అమెరికావ్యాప్తంగా నిరసనలు భగ్గుమన్నాయి. మొత్తం 50 రాష్ట్రాల్లోని అనేక ప్రధాన నగరాల్లో ప్రజలు భారీ సంఖ్యలో ఉద్యమించారు. 'హ్యాండ్స్ ఆఫ్' పేరుతో ర్యాలీలు నిర్వహించి, ట్రంప్నకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతిపక్షానికి ఇది అతిపెద్ద నిరసన ప్రదర్శనగా మారింది.టారిఫ్ పేరుతో ప్రపంచ దేశాలను ట్రంప్ భయపెడుతున్న విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ చర్యల వల్ల అమెరికాకి కూడా భారీ నష్టం వాటిల్లుతోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారుకునే ప్రమాదం కనిపిస్తోంది. ఇందుకు నిరసనగా పౌరహక్కుల సంఘాలు, కార్మిక సంఘాలు, ఎల్జీబీటీక్యూ మద్దతుదారులు, అనుభవజ్ఞులు, ఎన్నికల సంస్కరణ కార్యకర్తలు సహా 150కి పైగా సంస్థల మద్దతుతో మొత్తం 50 రాష్ట్రాల్లోని 1,200 ప్రాంతాల్లో ఈ హ్యాండ్స్ ఆఫ్ ర్యాలీలు జరిగాయి. అనేక చోట్ల ఇసుకేస్తే రాలనంత జనం కనిపించారు. కాగా నిరసనకారులు శాంతియుత ఆందోళనలు చేపట్టడంతో ఎలాంటి అరెస్టు జరగలేదు.ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు, వలసలు, ఆర్థిక వ్యవస్థ, మానవ హక్కులు వంటి అంశాలపై డొనాల్డ్ ట్రంప్, బిలియనీర్ ఎలాన్ మస్క్‌ను విమర్శించడానికి నేషనల్ మాల్ అండ్ మిడ్టౌన్ మానహట్టన్ నుంచి బోస్టన్ కామన్, వివిధ రాష్ట్ర క్యాపిటల్స్ వరకు వేలాది మంది నిరసనకారులు అమెరికా అంతటా గుమిగూడారు. సియాటెల్లో నగరంలోని ప్రఖ్యాత స్పేస్ నీడిల్ సమీపంలో నిరసనకారులు "నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడండి" అనే నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు.ట్రంప్ సలహాదారు, టెస్లా, స్పేస్ఎక్స్, సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్ కొత్తగా ఏర్పాటైన డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డీఓజీ) చీఫ్గా ప్రభుత్వ ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తున్నారు. తన పని పన్ను చెల్లింపుదారులకు కోట్లాది రూపాయలు ఆదా చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కానీ ఆయన చర్యలతో చాలా మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఇది చర్చకు దారితీసింది.నేషనల్ మాల్ ర్యాలీలో హ్యూమన్ రైట్స్ క్యాంపెయిన్ అధ్యక్షుడు కెల్లీ రాబిన్సన్ ఎల్జీబీటీక్యూ కమ్యూనిటీ పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును విమర్శించారు. కాంగ్రెస్కు చెందిన పలువురు డెమొక్రటిక్ సభ్యులు కూడా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు."మనం చూస్తున్న దాడులు కేవలం రాజకీయమైనవి కావు – అవి వ్యక్తిగతమైనవి. వారు మా పుస్తకాలను నిషేధించడానికి, హెచ్ఐవి నివారణ నిధులను తగ్గించడానికి, మా వైద్యులు, మా ఉపాధ్యాయులు, మా కుటుంబాలు, మా జీవితాలను నేరపూరితం చేయడానికి ప్రయత్నిస్తున్నారు," అని కెల్లీ రాబిన్సన్ అన్నారు.లో నిరసనకారులు "ప్రజాస్వామ్యాన్ని నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)", "సామాజిక భద్రత నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)," వంటి బోర్డులను ప్రదర్శించారు.కొలంబస్లోని స్టేట్ హౌస్లో గుమిగూడిన వందలాది మందిలో ఒహాయోలోని డెలావేర్ కౌంటీకి చెందిన 66 ఏళ్ల రిటైర్డ్ రోజర్ బ్రూమ్ కూడా ఉన్నాడు. తాను ఒకప్పుడు రీగన్ రిపబ్లికన్గా గుర్తింపు తెచ్చుకున్నానని, కానీ ఆ తర్వాత ట్రంప్ పట్ల విరక్తి చెందానని చెప్పారు."ఆయన ఈ దేశాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నారు. ఇది కేవలం ఫిర్యాదుల పరిపాలన మాత్రమే," అని బ్రూమ్ అన్నారు.న్యూయార్క్ పెయింటర్ షైనా కెస్నర్ (43) మాన్హాటన్ నడిబొడ్డున కవాతు చేస్తున్న ఒక గుంపులో చేరి నిరసన తెలిపారు. "నేను చాలా కోపంగా ఉన్నాను. తెల్లజాతి రేపిస్టుల గుంపు మన దేశాన్ని శాసిస్తోంది. అది సరైనది కాదు," అని అన్నారు.ఫ్లోరిడాలోని జూపిటర్లో జరుగుతున్న సీనియర్ క్లబ్ చాంపియన్షిప్లో డొనాల్డ్ ట్రంప్ పాల్గొనగా పామ్ బీచ్ గార్డెన్స్లో వందలాది మంది నిరసనకారులు గుమిగూడి నిరసనలు తెలిపారు.అధ్యక్షుడు ట్రంప్ వైఖరి స్పష్టంగా ఉంది: అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత, మెడికేర్ను ఆయన ఎల్లప్పుడూ పరిరక్షిస్తారు. ఇంతలో, డెమొక్రాట్ల వైఖరి అక్రమ విదేశీయులకు సామాజిక భద్రత, మెడికేర్ ప్రయోజనాలను ఇస్తోంది. ఇది ఈ కార్యక్రమాలను దివాళా తీస్తుంది. అమెరికన్ సీనియర్లను అణచివేస్తుంది," అని వైట్ హౌస్ చెప్పుకొచ్చింది. మరో వైపు ట్రంప్ టారిఫ్‌ల మోతకు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. మరోవైపు అమెరికాలోనూ ఆర్థిక మాంద్యం ఏర్పడే అవకాశం ఉందని ఆదేశ ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ధరలు విపరీతంగా పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. టారిఫ్ ప్రభావంతో ఇరాన్ కరెన్సీ, ఇరానియన్ రియాల్ , మళ్లీ భారీ పతనాన్ని చవిచూసింది. ఒక అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రియాల్ విలువ 10,43,000కి చేరుకుని చరిత్రలో అత్యంత కనిష్ఠ స్థాయిని తాకింది. ఈ సంక్షోభం నేపథ్యంలో రానున్న రోజుల్లో దీని విలువ ఎంతమేరకు తగ్గుతుందన్నది అనిశ్చితంగా మారింది. టెహ్రాన్‌లోని ఫెర్దౌసీ వీధి, దేశంలో కరెన్సీ మారక కేంద్రంగా ఉన్నప్పటికీ, అనేక మంది వ్యాపారులు నగదు బదిలీ వ్యాపారాన్ని నిలిపివేశారు.రియాల్ పతనం వల్ల ఇరాన్‌లో ద్రవ్యోల్బణం 40% దాటింది. ఆహార ధరలు కొన్ని సందర్భాల్లో 100% వరకు పెరిగాయి. సామాన్య ప్రజలు తమ ఆదాయాన్ని డాలర్లు, బంగారం వంటి సురక్షిత ఆస్తుల్లోకి మార్చడం వల్ల రియాల్‌పై ఒత్తిడి మరింత పెరుగుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, అంతర్జాతీయ ఆంక్షలు ఎత్తివేయకపోతే, ఈ సంక్షోభం తీవ్రతరమై ఆర్థిక స్థిరత్వం మరింత దెబ్బతింటుంది. ప్రస్తుతం ఇరాన్ ప్రభుత్వం ఈ సమస్యను ఎదుర్కొనేందుకు కొత్త వ్యూహాలను రూపొందించాల్సిన అవసరం ఉంది, లేకపోతే రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉంది.

## భార్యపై హత్యాయత్నం చేసిన భర్త

హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో లో దారుణం జరిగింది. ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కట్టుకున్న భార్య షబానా పర్విన్ ను బండరాయి తో మోది హత్యకు భర్త బస్రత్ ప్రయత్నించాడు. కొండాపూర్ లో ఓ ప్రైవేట్ ఆస్పత్రి వద్ద ఘటన జరిగింది. దాడి అనంతరం భార్యను నడిరోడ్డు పై వదిలేసి భర్త పరారయ్యాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. గర్భవతిగా ఉన్న భార్యను . తీవ్ర గాయాలతో చావు బ్రతుకుల మధ్య నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. దంపతులు పొందుతున్న హఫీజ్ పెట్ లో నివాసం ఉంటున్నారు.

# వక్ఫ్ బిల్లు.. జేడీయూకు షాక్ తప్పదా

పాట్నా, ఏప్రిల్ 7, (న్యూస్ పల్స్) ఎన్డీఏలోవక్ఫ్ బిల్లు సెగలు పుట్టిస్తోంది. పంతం పట్టి బిజెపి పార్లమెంటులో ఈ బిల్లును ఆమోదించుకుంది. కానీ దానికి అనుకూలంగా ఓటు వేసిన పార్టీలు ఇప్పుడు మూల్యం చెల్లించుకుంటున్నాయి. బీహార్లో ముస్లిం మైనారిటీ నేతలు పెద్ద ఎత్తున జేడీయుకు గుడ్ బై చెబుతున్నారు. గత రెండు రోజులుగా ఈ రాజీనామాల పర్వం కొనసాగుతోంది. దీంతో జేడీయులో బలమైన చర్చ నడుస్తోంది. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న తరుణంలో జెడియుకు ఇది గట్టి దెబ్బ. ఈ విషయంలో బీహార్ సీఎం నితీష్ కుమార్ సైతం పునరాలోచనలో పడినట్లు సమాచారం.ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం టిడిపి , జెడియు. ఈసారి మిత్రుల సహకారం లేకుండానే కేంద్రంలో అధికారంలోకి వస్తామని బిజెపి అగ్ర నేతలు భావించారు. కానీ ఎన్నికల ఫలితాల్లో సీన్ మారింది. మెజారిటీ మార్కుకు 40 ఎంపీ స్థానాల దూరంలో ఎన్డీఏ నిలిచిపోయింది. దీంతో 16 ఎంపీ సీట్లు తెచ్చుకున్న తెలుగుదేశం, 12 ఎంపీ సీట్లు గెలిచిన జేడీయు మద్దతు కీలకంగా మారింది. ఈ రెండు పార్టీలు మద్దతు తెలపడంతో ఎన్డీఏ అధికారంలోకి రాగలిగింది. ఎన్డీఏ కీలక భాగస్వాములుగా ఉన్న ఈ రెండు పార్టీలు.. తాజాగా వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలపాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. అయితే ఇది ఈ రెండు పార్టీలకు రాజకీయంగా నష్టం తప్పదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఏపీ కంటే బీహార్లో ముస్లింల జనాభా అధికం. అయితే ఈ బిల్లు విషయంలో మద్దతు తెలపవద్దని నితీష్ కుమార్ తో పాటు చంద్రబాబుపై ముస్లింలు ఒత్తిడి చేశారు. కానీ వారిద్దరూ వినలేదు. అందుకే రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఇఫ్తార్ విందుకు ముస్లింలు ముఖం చాటేశారు. బీహార్ లో అయితే బాహటంగానే వ్యతిరేకించగా.. ఏపీలో మాత్రం కొంతవరకు హాజరయ్యారు. అయితే ఈ బిల్లు ఆమోదం పొందడంతో ఇప్పుడు బీహార్లో జెడియుకు నేతలు గుడ్ బై చెబుతున్నారు. ఆ పార్టీ సీనియర్ నేతలు రాజునయ్యర్, తబరేజ్ సిద్ధికి ఆలిగ్, మహమ్మద్ షానవాజ్ మాలిక్, మహమ్మద్ ఖాసిం అన్సారీలు ఇప్పటికే పార్టీకి గుడ్ బై చెప్పారు. ఈరోజు మరో సీనియర్ నేత నదీమ్ అక్తరు సైతం రాజీనామా ప్రకటించారు. వరుసగా ఐదుగురు సీనియర్లు జెడియుకు గుడ్ బై చెప్పడంతో మైనారిటీల బలం తగ్గినట్లు అయింది.బీహార్లో ముస్లిం మైనారిటీ నేతలు పెద్ద ఎత్తున జేడీయుకు గుడ్ బై చెబుతున్న తరుణంలో అందరి దృష్టి ఏపీపైపడింది. ఈ బిల్లునకు టిడిపి సైతం మద్దతు ప్రకటించింది. దీంతో ఆ పార్టీకి సైతం మైనారిటీలు దూరమయ్యే అవకాశం ఉంది. కానీ బీహార్ తో పోల్చుకుంటే ఏపీలో ముస్లింల సంఖ్య తక్కువ. తెలుగుదేశం పార్టీలో సైతం ముస్లిం నేతలు అంతంత మాత్రం. అందుకే ఆ స్థాయి ప్రభావం ఇక్కడ ఉండదని తెలుస్తోంది. అయితే మొన్నటి ఎన్నికల్లో టిడిపి కూటమికి మద్దతు తెలిపారు ముస్లింలు. అటువంటి వారంతా వచ్చే ఎన్నికల నాటికి దూరమయ్యే అవకాశం ఉందని వైసీపీ అంచనా వేస్తోంది. అయితే ఈ బిల్లును సవరించడంతో ముస్లింలకు అధిక ప్రయోజనమని.. తమ సూచన మేరకు ఈ బిల్లులో చాలావరకు సవరణలు తీసుకొచ్చారని టిడిపి చెబుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## మద్యం మత్తులో మంటల్లో ఉపాధ్యాయుడి మృతి



సూర్యాపేట జిల్లా కోదాడ మండలం మంగలి తండా ఒక ఘటన విషాదంతంగా ముగిసింది. ఒక చిన్న అజాగ్రత్త. అనుకోని ప్రాణ నష్టం చేకూర్చింది. మద్యం మత్తులో పడుకున్న ఓ ఉపాధ్యాయుడి జీవితం నిద్రలోనే ముగిసింది. ధారావత్ బాలాజీ (52), స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్నారు.పండగ రోజున కుటుంబం పుట్టింటికి వెళ్లగా లాజీ ఒంటరిగా ఇంట్లో మద్యం తాగి, సిగరెట్ తాగుతూ మంచంపై పడుకున్నారు. అయితే, సిగరెట్ ఆర్పకుండానే నిద్రలోకి జారిపోయారు. కొద్ది సేపటికే మంచం పై మంటలు చెలరేగాయి. కూలర్ గాలి తోడవడంతో ఒక్కసారిగా భారీగా మంటలు వ్యాపించాయి. చుట్టూ ఎవరూ లేకపోవడం, మత్తులో ఉండటంతో బాలాజీ మంటలలో చిక్కుకుని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కోదాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# భారత్ లో ఎయిర్ ట్యాక్సీ...

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఏప్రిల్ 7, భారతదేశంలో ఎయిర్ మొబిలిటీ రంగంలో ఒక పెద్ద మార్పు రాబోతోంది. సర్లా ఏవియేషన్ అనే ఏరోస్పేస్ స్టార్టప్ కంపెనీ దేశంలోనే మొట్టమొదటి ఎలక్ట్రిక్ ఫ్లయింగ్ టాక్సీ "శూన్య"ను 2028 నాటికి విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. మొదట ఈ సేవ బెంగళూరులో ప్రారంభించబడుతుంది. ఆ తర్వాత ఢిల్లీ, ముంబై, నోయిడా, పూణే వంటి మహానగరాలకు విస్తరించబడుతుంది.ఈ సేవను భారతదేశం అంతటా 5 సంవత్సరాలలో విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కంపెనీ సీఈఓ అడ్రియన్ ష్మిట్ తెలిపారు. ప్రత్యేక విషయం ఏమిటంటే, దీని ఒక ట్రిప్ ధర ఓలా, ఊబర్ ప్రీమియం క్యాబ్ సర్వీస్‌తో సమానంగా ఉంటుంది. తద్వారా ఇది సాధారణ ప్రజలకు కూడా అందుబాటులో ఉంటుంది.శూన్య ఎయిర్ టాక్సీ పూర్తిగా ఎలక్ట్రిక్ ప్లాట్‌ఫారమ్‌పై అభివృద్ధి చేయబడింది. ఇది గంటకు 250 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ఎగరగలదు. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 160 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. అయితే, ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం పొందడానికి దీనిని 25 నుండి 30 కిలోమీటర్ల దూరంలోని నగర ప్రయాణాల కోసం ఉపయోగించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.ఈ టాక్సీలో ఒకేసారి ఆరుగురు ప్రయాణికులు, ఒక డ్రైవర్ ప్రయాణించవచ్చు. దీని మొత్తం లోడింగ్ సామర్థ్యం దాదాపు 680 కిలోగ్రాములు. కంపెనీ ప్రస్తుతం దీని నమూనాను ప్రదర్శించింది, అయితే ఉత్పత్తి వెర్షన్‌లో అనేక సాంకేతిక నవీకరణలు చూడవచ్చు.శూన్య ఎయిర్ టాక్సీని కేవలం ప్రయాణీకుల రవాణా కోసం మాత్రమే కాకుండా, అత్యవసర వైద్య సేవల కోసం కూడా అభివృద్ధి చేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లోని తీవ్రమైన రోగులను ట్రాఫిక్ నుండి తప్పించి సమయానికి ఆసుపత్రికి చేర్చడానికి ఉచిత ఎయిర్ అంబులెన్స్ సేవను కూడా ప్రారంభిస్తామని కంపెనీ ప్రకటించింది. ఈ ఆవిష్కరణ భారతదేశం ఏరోస్పేస్ టెక్నాలజీ, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ దిశగా ఒక విప్లవాత్మక అడుగుగా పరిగణించబడుతోంది.

# మ్యాట్రిమోనీ యప్ తో మోసం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిఏప్రిల్ 7,** హైదరాబాద్‌కు చెందిన ఒక యువతి ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తి చేతిలో లైంగిక వేధింపులకు, ఆర్థిక దోపిడీకి గురైంది. ఆమె ఫిర్యాదు ఆధారంగా, చిల్కల్‌గూడ పోలీసులు కేసు నమోదు చేసి.. నిందితుడు, నాగోల్ నివాసి అయిన 34 ఏళ్ల కొర్రా రాజా అలియాస్ కొర్రా రాజ్ చౌహాన్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. మాయమాటలతో నమ్మించి బాధితురాలిని లైంగికంగా లోబరుచుకున్నట్లు నిందితుడు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. బాధితురాలు ఏప్రిల్ 1న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చిందిచిల్కలగూడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. అనుదీప్ మాట్లాడుతూ.. నిందితుడు మ్యాట్రిమోనియల్ యాప్ ద్వారా యువతిని సంప్రదించాడని, ఆమె నమ్మకాన్ని సంపాదించడానికి మూడు నెలలపాటు మాయ మాటలు చెప్పినట్లు గుర్తించారు. ఆమెతో ఎమోషనల్ బాండింగ్ ఏర్పరచుకున్న తర్వాత, పలుమార్లు ఆమెపై లైంగిక దాడి చేశాడు. తరువాత ఆమె సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని ఉపయోగించి ఆమెను బ్లాక్ మెయిల్ చేశాడు. రూ. 1.5 లక్షలు బలవంతంగా వసూలు చేసినట్లు తెలుస్తోంది. కొర్రా రాజాకు ఆల్రెడీ మ్యారేజ్ అయినట్లు పోలీసుల విచారణలో బయటపడింది.అతను మహిళలను ట్రాప్ చేసేందుకు మ్యాట్రిమోనియల్ సైట్లలో అనేక నకిలీ ప్రొఫైల్‌లను సృష్టించాడని పోలీసులు చెబుతున్నారు. బాధితులను ఆర్థికంగా, మానసికంగా దోపిడీ చేసేవాడని వెల్లడించారు. విచారణలో, నిందితుడు వివాహ యాప్‌ల ద్వారా చాలామంది మహిళలను వేధించినట్లు అంగీకరించాడు.

పోలీసులు మ్యాట్రిమోనియల్ యాప్ నుంచి చాట్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీ రుజువులు, ఇతర డిజిటల్ ఆధారాలతో సహా బలమైన ఆధారాలను సేకరించారు.

## ఎక్సైజ్ సుంకం భారం ప్రజలపై కాదు కంపెనీలపైనే– పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కేంద్రం క్లారిటీ

న్యూఢిల్లీ. ఏప్రిల్ 7 దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరిగాయి. లీటర్‌పై 2రూపాయలు పెంచుతున్నట్టు చమురు సంస్థలు ప్రకటించాయి. ప్రభుత్వం సోమవారం నాడు పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని రూ. 2 పెంచినట్లు ప్రకటించింది, గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం. ఈ మార్పులు మంగళవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ భారం ప్రజలపై పడబోదని కేంద్రం స్పష్టం చేసింది. ఇది కేవలం కంపెనీలకే వర్తిస్తుందని క్లారిటీ ఇచ్చింది.

***సిలిండర్‌పై రూ. 50 పెంపు***

: దేశవ్యాప్తంగా గ్యాస్ వినియోగదారులకు బిగ్ షాక్ ఇచ్చింది కేంద్రం. ఎల్పీజీ సిలిండర్‌పై 50 రూపాయలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

# కోట్ల ఆస్తిని వదిలేసి.. సన్యాసం

గాంధీనగర్ ఏప్రిల్ 7, గుజరాత్ లోని నగరానికి చెందిన జైన్ బ్లాక్‌కు చెందిన నరేంద్ర గాంధీ, సంగీత గాంధీ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వారిలో, ఇప్పుడు 26 ఏళ్ల కుమార్తె నికితా విలాసవంతమైన జీవితాన్ని వదులుకుని సన్యాసం స్వీకరించాలని నిర్ణయించుకుంది. నరేంద్ర గాంధీ ఒక కోటీశ్వరుడు. గొప్ప ధనవంతుడు. అయితే, ఇప్పుడు బిలియనీర్ కుమార్తె నికితా సిరి తన సంపదను వదులుకుంది. నికిత గత ఏడు సంవత్సరాలుగా సన్యాసి కావాలని కోరుకుంది. ఆమె కోరిక ఇప్పుడు నెరవేరింది.నికిత సన్యాసం స్వీకరించాలని నిర్ణయించుకోవడంతో, ఆమె బంధువులు యాద్గిర్‌లో గొప్ప ఊరేగింపు నిర్వహించారు. వివిధ సంగీత వాయిద్యాలతో ఊరేగింపు జరిగింది, మొత్తం జైన సమాజం అందులో పాల్గొంది. నికితా ఇకపై ఎలాంటి వస్తువులను ఉపయోగించనందున ఊరేగింపు సమయంలో ప్రజలకు కొత్త దుస్తులతో సహా వివిధ వస్తువులను విరాళంగా ఇచ్చింది. ప్రమాణాలు అంగీకరించిన తర్వాత, అత్యంత కష్టతరమైన మార్గాన్ని తీసుకోవాలి. బూట్లు ధరించకూడదు, రవాణా కోసం ఎటువంటి వాహనాలను ఉపయోగించకూడదు. మీరు ఒకే చోట రెండు రోజుల కంటే ఎక్కువ ఉండకూడదుతెల్లని, శుభ్రమైన బట్టలు ధరించాలి. రోజువారీ నడక జీవితాన్ని గడపాలి. సన్యాసం స్వీకరించిన తలవెంట్రుకలను బ్లేడు ఉపయోగించకుండా చేతితోనే గుండు చేయించుకుంటారు. నికితా ఇంత కష్టతరమైన జీవితాన్ని ఎంచుకుంది. నాన్న ధనవంతుడు అయినప్పటికీ, అవన్నీ వదిలేసుకుంది. తన కుటుంబాన్ని, బంధువులను విడిచిపెట్టి సన్యాసిగా మారడం గురించి మాట్లాడిన నికిత, "గురుకులవాసికి వెళ్లడం నాకు సంతోషంగా ఉంది" అని అన్నారు.


అన్నీ వదిలి వెళ్ళడం పట్ల నాకు ఎలాంటి బాధ లేదు అని, నేను చాలా సంతోషంగా ఉన్నాను" అని నికిత వెల్లడించింది. భగవంతుడు మహావీరుడు చెప్పినట్లుగా, నా ఆత్మ పరమాత్మగా మారాలని కోరుకుంటుంది, అందుకే నేను ఈ మార్గాన్ని ఎంచుకున్నాను. చాలా కాలంగా, నా తండ్రితో సహా మొత్తం కుటుంబం నాకు కారు, బైక్‌తో సహా నేను అడిగినవన్నీ ఇచ్చింది.కానీ, "నాకు ఇప్పుడు అందులో ఏవీ వద్దు" అని నికిత పేర్కొంది. ఏడు సంవత్సరాల క్రితం, నేను ఈ జీవితం వద్దు అని నిర్ణయించుకున్నాను. అందుకే, నేను సన్యాసి కావాలని నిర్ణయించుకున్నాను. కానీ, తల్లిదండ్రులు మొదట్లో ఒప్పుకోకపోయినా.. వారిని ఒప్పించి, 7 సంవత్సరాల తర్వాత, నేను పరమాత్మ మార్గంలో నడిచేందుకు సిద్ధం అయ్యానని చెప్పింది.

# 1857 సిపాయిల తిరుగుబాటులో ఆంగ్లేయులకు ఎదురు తిరిగిన మొదటి సిపాయి మన మంగళ్ పాండే. -నేడు ఆయన వర్ధంతి




భారతదేశనికి స్వేచ్ఛ, స్వాతంత్రం కావాలని కలలుకన్న మహనీయుడు అత డు. అతడి పేరు వింటేనే బ్రిటిష్ వారి గుండెలో చలి జ్వరం పుట్టించిన భారతదేశ సింహస్వప్నం. బహుశా ఈ తరం యువకులకు మంగల్ పాండే గురించి అంతగా తెలువకపోవచ్చు కానీ దేశ మొదటి స్వతంత్ర్య సంగ్రామంలో బొబ్బిలి పులిల పోరాడిన ధీరుడు. మంగల్ పాండే 19 జులై 1827న ఉత్తరప్ర దేశ్‌లోని నగ్వ గ్రామంలో దివాకర్, అభైరని పాండే లకు జన్మించాడు. 1857- 58 మధ్య కాలంలో ఉత్త ర, మధ్య భారతదేశంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సిపాయిల తిరుగుబాటు జరిగింది. భారత చరిత్రకా రులు ఈ తిరుగుబాటును ప్రథమ స్వతంత్ర్య సంగ్రా మంగా భావిస్తారు. దశాబ్దాలుగా భారతీయ సిపాయి లకి బ్రిటిష్ అధికారులకీ మధ్యగల జాతీయ, సాంస్కృతిక, సామాజిక వైరుధ్యాలు తిరుగుబాట్లకి దారితీశాయి. బ్రిటిష్ వారికి భారత పాలకులైన మొగలులు, పీష్వాల పట్ల నిర్లక్ష్య వైఖరి లాంటి రాజకీ య కారణాల వల్ల భారతీయులు బ్రిటిష్ పాలనను వ్యతిరేకించారు. డౌహల్సి ప్రవేశపెట్టిన రాజ్యసంక్ర మణ సిద్ధాంతం లాంటివి ప్రజాగ్రహానికి కారణమ య్యాయి. ఈనేపథ్యంలో బ్రిటిష్ వారు సిపాయిలను ఇబ్బందులకు గురిచేశారు. దాని ఫలితంగా 1857 మార్చ్ నెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన సైనికుడు మంగల్ పాండే బ్రిటిష్ సార్జెంట్ మీద దాడిచేసి, అతని సహాయకుడిని గాయపరచాడు. దానికి సార్జెంట్.. మంగల్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి పాండేను బంధించాలని జమిందార్‌ను ఆజ్ఞాపించాడు. అతను కూడా జమిం దార్ ఆజ్ఞను తిరస్కరించాడం ద్వారా సిపాయిల తిరుగుబాటు మొదలైంది. బ్రిటిష్ వారిని భారత సిపాయిలు ఊచకోత కోశారు. దీంతో మంగల్ పాండేను, జమిందార్‌ను బ్రిటిష్ ప్రభుత్వం పట్టుకొని ఏప్రిల్ 8న ఉరితీసింది. పాండే స్ఫూర్తితో మధ్య భారతదేశంలో ఝాన్సీరాణి, నానాసాహెబ్ లాంటి ధీరులు కూడా స్వతంత్ర్య సంగ్రామంలో పోరాడారు. పాండేకు గౌరవార్థం అప్పటి ప్రభుత్వం 1984లో పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసింది.

# స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ గేయం వందేమాతరం రచయిత బకీంచంద్ర చటర్జీ -నేడు ఆయన వర్ధంతి



స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ గేయం వందేమాతరం రచయిత బకీంచంద్ర ఛటర్జీ 26 జూన్ 1838న బెంగాల్‌లోని కంతల్‌పురాలో జన్మించారు . బెంగాల్‌లో మొదటగా బి.ఏ డిగ్రీ పొందిన వ్యక్తి ఈయనే కావడం విశేషం. తండ్రివలెనే ఈయన కూడా డిప్యూటీ కలెక్టరయ్యాడు. స్వస్థాన వేష భాషల పట్ల గౌరవాభిమానాలు కలవాడు. ఇరవై ఏళ్ళు నిండకముందే 'లలిత ఓ మానస్' అనే కవితా సంపుటి రచించాడు. దుర్గేశ్ నందిని, కపాలకుండల, మృణాళిని, దేవీ చౌధురాణి మొదలైన 15 నవలలు రాశాడు. దేశాన్ని మాతృమూర్తిగా సంబో ధిస్తూ... దేశభక్తిని ప్రబోధిస్తూ... 'వందేమాతరం' గేయం రాసిన తర్వాత దానిని 'ఆనంద్‌మఠ్' న వలలో పొందుపరిచాడు. ఈ న వల వివిధ భారతీయ భాషలలో నికి అనువదించబడడం వలన ఈ గేయం దేశవ్యాప్తంగా ప్రచా రాన్ని పొందింది. ఈ గేయాన్ని బహిరంగంగా గానం చేయటాన్ని నాటి ప్రభు త్వం నిషేధించింది. ఈయన 55 ఏళ్ళ వయస్సులో 8 ఏప్రిల్ 1894 లో కలకత్తాలో పరమపదించారు. వందేమాతరం

వందేమాతరం

సుజలాం సుఫలాం మలయజ శీతలామ్

సస్యశ్యామలాం మాతరం వందేమాతరం

శుభ్రజ్యోత్స్న పులకిత యామినీమ్

ఫుల్ల కుసుమిత ద్రుమదళ శోభినీమ్

సుహాసినీం సుమధుర భాషిణీమ్

సుఖదాం వరదాం మాతరం వందేమాతరం

కోటి కోటి కంఠ కలకల నివాద కరాలే

కోటి కోటి భుజై ధృత ఖర కరవాలే

అబలాకేనో మాం ఎతో బలే

బహుబల ధారిణీం నమామి తారిణీం

రిపుదల వారిణీం మాతరం వందేమాతరం

తుమి విద్యా తుమి ధర్మ

తుమి హృది తుమి మర్మ

త్వంహి ప్రాణః శరీరే

బహుతే తుమి మా శక్తి

హృదయే తుమి మా భక్తి

తో మారయి ప్రతిమాగడి మందిరే మందిరే

వందేమాతరం

త్వంహి దుర్గా దశ ప్రహరణధారిణీ

కమలా కమలదళ విహారిణీ

వాణి విద్యాదాయినీ, నమామిత్వాం, నమామి కమలాం

అమలాం, అతులాం, సుజలాం, సుఫలాం,మాతరం వందేమాతరం

శ్యామలాం, సరలాం, సుస్మితాం, భూషితాం

ధరణీం, భరణీం, మాతరం వందేమాతరం

వందేమాతరం

వందేమాతర గేయం యొక్క పూర్తి భావం

భారతమాత నీకు వందనం గల గల పారే ప్రవాహవాలతో సుభిక్షమైన పాడి పంటలతో

మలయమారుతముల చల్లని గాలులతో, సస్యశ్యామలమైన దేశమా నీకు వందనం

ఓ భారతమాత నీకు వందనాలు

చల్లని వెన్నలలు కలిగిన రాత్రులతో, వికసించిన పువ్వులు పచ్చని చెట్ల శోభతో

స్వచ్ఛమైన నవ్వులు మధురమైన మాటలతో మాకు సుఖములను వరములనిచ్చు మాత నీకు వందనాలు

ఓ భారతమాత నీకు వందనాలు

కోట్లాది గొంతుకలు నినాధములు కలిగిన, అనేక కోట్ల భుజములు కరములు కలిగిన దేవి అబలలకు బలమునిచ్చు శక్తివి, బహు శక్తులు ధరించిన మాతా , శత్రువులనుంచి మమ్ము రక్షించే మాతల్లి నీకు వందనాలు

ఓ భారతమాత నీకు వందనాలు

నీవే విధ్యవు నీవే ధర్మము నీవే హృదయము నీవే మర్మము మా శరీరములో ప్రాణము నీవే మాలో శక్తివి నీవే, భక్తివి నీవే మా హృదయ మందిరములో ప్రతిమవు నీవే

ఓ భారతమాత నీకు వందనాలు

పలు ఆయుధములు చేతపట్టిన దుర్గామాతావు నీవే , పద్మధలమునందు విహరించే లక్ష్మివి నీవే జ్ఞానాన్ని ప్రసాదించు శారదా మాతవు నీవే తల్లి నీకు నమస్కరించుచున్నాము కమలా అమలా అతులా సుజలా సుఫలా మాత నీకు వందనం

ఓ భారతమాత నీకు వందనాలు

శ్యామలా సరళా సుశ్మితా అలంకృతా మా భారము మోయు భారత మాత నీకు వందనము

ఓ భారతమాత నీకు వందనాలు

# పేరుకు రైజింగ్ స్టేట్..కానీ వైద్య సేవలకు దిక్కులేదు షర్మిలా రెడ్డి

విజయవాడ ఏపీ పేరుకు రైజింగ్ స్టేట్..కానీ వైద్య సేవలకు దిక్కులేదు. పేదోడి ఆరోగ్యానికి రాష్ట్రంలో భరోసా లేదని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వానిది అంతులేని నిర్లక్ష్యం. ఆరోగ్య శ్రీ సేవల కింద రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం నిజంగా సిగ్గుచేటు. గత 9 నెలలుగా పూర్తి స్థాయిలో బకాయిలు విడుదల చేయకుండా, వైద్య సేవలు ఆపేదాక చూడటం అంటే, ఆరోగ్యశ్రీ పై సర్కారుకున్న చిత్తశుద్ధి ఏంటో అర్థమౌతుందని అన్నారు.

పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమే ఇదంతా. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచే, ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీగా మారింది. పేదోడికి వైద్యం అందని ద్రాక్ష అయ్యింది. వైద్య సేవలను విస్తృత పరుస్తామని.. వైద్యానికి గ్లోబల్ సిటీగా చేస్తామని, గొప్పలు చెప్పే చంద్రబాబు గారు.. ముందు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయండని అన్నారు.

ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టినా అవి చెల్లించాల్సిన బాధ్యత మీదే అని తెలుసుకోండి. వెంటనే ఆసుపత్రుల యాజమాన్యాలను చర్చలకు పిలవండి. తక్షణం వైద్య సేవలను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోండి. రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ కింద వైద్యం అందక ఏ ఒక్కరూ మృతిచెందినా, అవి కూటమి ప్రభుత్వం చేసిన హత్యలే అవుతాయని గుర్తుపెట్టుకోండి. పేదవారి ఆరోగ్యానికి సంజీవనిలా మారిన ఆరోగ్య శ్రీ పథకానికి, ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# విశాఖ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా డుంబ్రిగూడ మండలం, పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామానికి బయలుదేరారు. గిరిజన గ్రామాల అభివృద్ధి నిమిత్తం చేస్తూనే "అడవి తల్లి బాట" కార్యక్రమానికి పెదపాడు గ్రామంలో అయన శ్రీకారం చుడతారు. అంతకు ముందు విమానాశ్రయంలో విశాఖ జిల్లా కలెక్టర్ శ్రీ ఎం.ఎన్.హరేంద్రప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు, యలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పోరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, పార్టీ పీఏసీ సభ్యులు కోన తాతారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ, పార్టీ నేతలు డాక్టర్ సందీప్ పంచకర్ల, పసుపులేటి ఉషాకిరణ్, బోడపాటి శివదత్, భీశెట్టి వసంత లక్ష్మి తదితరులు ఘన స్వాగతం పలికారు

# సంక్షేమ పథకాలకు..నిధులు ఎలా

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఏప్రిల్ 7, రేవంత్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. వాటిల్లో ముఖ్యంగా రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. వీటి అమలు కోసం భారీగా నిధులు కావాలి. దీంతో ఆర్థిక శాఖ అధికారులు నిధుల సేకరణపై ఫోకస్ పెట్టారు.తెలంగాణ ప్రభుత్వం రెండు సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది. వీటి అమలు కోసం మూడు నెలల్లో దాదాపు రూ.15 వేల కోట్లు అవసరం అని తెలుస్తోంది. ఆ నిధుల సమీకరణకు ప్రత్యామ్నాయ వనరులు, రుణాలపై ఆర్థిక శాఖ ఫోకస్ పెట్టింది. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని.. ఈ ఆర్థిక సంవత్సరం నుంచే అమలు చేయనున్నారు.రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా.. ఇప్పుడు నిరుద్యోగుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అర్హులను ఎంపిక చేసి.. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆర్థిక సాయం మంజూరు పత్రాలను పంపిణీ చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ పథకానికి రూ.6 వేల కోట్లు ఇస్తామని స్పష్టం చేసింది. జూన్ 2 నాటికి ఈ పథకం కోసం రూ.6 వేల కోట్లు నిధులు కావాలి.ఇక జూన్ నుంచే ఖరీఫ్ పంటల సాగు సీజన్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. రైతు భరోసాకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండు పంటలకు కలిపి.. రూ.18 వేల కోట్లను బడ్జెట్‌లో కేటాయించారు. వీటిలో రూ.9 వేల కోట్లను ఖరీఫ్ సాగుకు పెట్టుబడి కింద వ్యవసాయ శాఖకు విడుదల చేయాలి.ఈ రెండు పథకాల అమలు కోసం జూన్ నాటికి రూ.15 వేల కోట్లను ఆర్థిక శాఖ సిద్ధం చేయాల్సి ఉంది. దీంతో అధికారులు నిధుల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇతర శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు కూడా మరిన్ని నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఈ నెల ఒకటిన ప్రారంభం కాగా.. ఈ నెల 8న బాండ్ల విక్రయం ద్వారా రూ.2 వేల కోట్ల నూతన రుణాల సేకరణకు ఆర్థికశాఖ ప్రయత్నాలు చేస్తోంది.మరోవైపు రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో.. ప్రభుత్వం ఈ ఏడాది ఇంధన శాఖకు బడ్జెట్‌లో రూ.21 వేల కోట్లు కేటాయించింది. వీటి నుంచి విద్యుత్ సంస్థలకు రాబోయే మూడు నెలల్లో రూ.5 వేల కోట్ల వరకు విడుదల చేయాల్సి ఉంటుంది. యువ వికాసం, రైతుభరోసా, విద్యుత్ రాయితీ నిధులు తప్పనిసరిగా విడుదల చేయాల్సినవే. అందుకే వాటికే ప్రాధాన్యమిస్తూ సమీకరిస్తున్నట్లు ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వ భూముల విక్రయాల ద్వారా నిధులు సమీకరించవచ్చని తొలుత భావించారు. కానీ ప్రస్తుతం అది సాధ్యం కాదని తెలుస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ మార్గాలపై ప్రభుత్వం ఫోకస్ పెడుతోంది. కొత్త రుణాల సేకరణపైనే ఎక్కువగా ఆశలు పెట్టుకుంటున్నట్టు సమాచారం. ప్రస్తుతం పన్నుల ద్వారా వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలు, పింఛన్లు, పాత రుణాలపై వడ్డీలు, అసలు కిస్తీల చెల్లింపులకే సరిపోతోందని తెలుస్తోంది.ప్రభుత్వం ప్రాధ్యాన్యత ఇస్తున్న సంక్షేమ పథకాలకు ఇవ్వాల్సిన నిధులను.. ఇతర మార్గాల ద్వారా సమీకరించక తప్పదని అధికారులు చెబుతున్నారు. అమలు చేయాల్సిన తేదీలు దగ్గరపడుతున్న నేపథ్యంలో.. అధికారులు కూడా ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ -7 ప్రజాబలం**రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపన్నులు తినే ఆహారాన్ని పేద ప్రజలు తినాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనతో దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వ%శీ% అందిస్తుందని ప్రజలు ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దువ్వాసి దేవరాజు,శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,రవి,కరుణాకర్ రెడ్డి వినోద్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పై మరో కేసు..?



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 7, కేటీఆర్ కు అత్యంత అనుచరుడు కొణతం దిలీప్ విదేశీ పర్యటనల ఖర్చు.. కొత్త సెక్రటేరియట్ నిర్మాణానికి అదనపు వ్యయం.. ఇలా చెప్పుకుంటూ పోతే బొచ్చెడు. కానీ ఏ ఒక కేసులోనూ కెసిఆర్ ను రేవంత్ రెడ్డి ఇరికించలేదు. ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయలేదు. ఏదో అనుకూల మీడియాలో గట్టి ప్రచారం తప్ప.. ఇంతవరకు ఊదు కాలింది లేదు.. పీరి లేచింది లేదు.. ఇక ఇప్పుడు తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమస్తే తెలంగాణ మీద ఫోకస్ పెట్టింది. గతంలో ఇది లక్ష్మీ రాజానికి చెందింది.అధికారంలోకి వచ్చిన తర్వాత కెసిఆర్ దీనిని ఓన్ చేసుకున్నాడు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజ్ న్యూస్ అప్పటి టిఆర్ఎస్ గొంతుగా ఉండేది. ఇది తెలంగాణ భవన్ కేంద్రంగానే చాలా రోజులపాటు కార్యకలాపాలు సాగించింది. అధికారంలో ఉన్నన్ని రోజులు నమస్తే తెలంగాణ, టీ న్యూస్, తెలంగాణ టుడే పేపర్లకు విపరీతంగా ప్రభుత్వ ప్రకటనలు వచ్చేవి. గత పది సంవత్సరాలలో ఈ మీడియా సంస్థలకు ప్రభుత్వం 348.43 కోట్లను ప్రకటనల రూపంలో ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇప్పుడు ఈ విషయాన్ని విజిలెన్స్ అధికారుల బృందం ప్రాథమికంగా గుర్తించింది. దీనికి సంబంధించిన దర్యాప్తుని కూడా మొదలుపెట్టింది. ఇక ఇదే విషయంపై సమాచార శాఖ మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఓపెన్ గా అయిన విమర్శలు చేశారు.." పత్రికలకు సర్కులేషన్.. చానల్స్ కు రేటింగ్ ఆధారంగా టారిఫ్ ఇస్తారు. గులాబీ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న సమయంలో సొంత మీడియా కోట్ చేసిన ధరకు సమాచార అధికారులు ఒకే చెప్పారని" ఇటీవల పొంగులేటి ఆరపించారు.ఇక సమాచార శాఖలో పనిచేస్తున్న విశ్రాంత అధికారులు కూడా టిఆర్ఎస్ సొంత మీడియా గా పేరుపొందిన తెలంగాణ టుడే విషయంలోనూ నిబంధనలు ఉల్లంఘించారని ఆరోపించారు. నిబంధన ప్రకారం ఒక పత్రిక 18 నెలల పాటు నిరంతరాయంగా పబ్లిష్ అవ్వాలి. ఆ తర్వాత ఇంకా గవర్నమెంట్ యాడ్స్ జారీకి ఎం ప్యానల్ లో చోటు దక్కించుకోవాలి. ఆ తర్వాతే దానికి ప్రకటనలు ఇవ్వాలి. కానీ తెలంగాణ టుడే ఏర్పాటైన మూడు నెలలకే ఆ పత్రికకు ప్రకటనలు ఇవ్వాలని ఉత్తరుడు జారీ అయ్యాయని ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారు. అయితే ఈ ఉత్తర్వులు ఇచ్చింది ఎవరు? వాటిపై సంతకాలు చేసింది ఎవరు.. సెక్రటేరియట్ బిజినెస్ రూల్స్ పాటించకుండా మౌఖిక ఆదేశాలతోనే కథ మొదలు పెట్టారా.. అనే అంశాలపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తులోనే ఇంత వ్యవహార సాగితే.. ఇక తవ్వుతుంటే ఎన్ని విషయాలు తెలుస్తాయో చూడాల్సి ఉంది. మరి దీనిపైనైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గట్టిగా దృష్టి సారిస్తుందా.. కెసిఆర్ ను ఫిక్స్ చేస్తుందా.. ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి. ఒకవేళ ఈ కేసు కూడా కోల్డ్ స్టోరేజ్ లోకి వెళ్తే.. ఇకపై కేసీఆర్ పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టిన ఏ కేసు కూడా ముందుకు వెళ్లదనే అనుకోవాలి.

# కమలదళంలో కోల్డ్ వార్

హైదరాబాద్, ఏప్రిల్ 7, "రాజాసింగ్‌కు ఎవరూ సాటిలేరు.. ఆయన హిందూ ధర్మానికి ఆదర్శం. సర్వం హిందూ ధర్మం కావాలన్నదే రాజాసింగ్ లక్ష్యం". ఈ మాటలు అన్నది మరెవరో కాదు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్. సడెన్‌గా బండి అంతలా రాజాసింగ్‌ను ఎందుకు పొగడాల్సి వచ్చింది? హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ముందు.. శ్రీరామనవమి శోభాయాత్రకు ముందు.. రాజాసింగ్‌ను బండి సంజయ్ ఎందుకు ఆకాశానికి ఎత్తారు? ఏదైనా వ్యూహం దాగుందా? మరెవరిపైనైనా మైండ్ గేమ్ ఆడారా? అనే చర్చ నడుస్తోంది. ఈమధ్య గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రెచ్చిపోతున్నారు. కిషన్‌రెడ్డి టార్గెట్‌గా తూటాల్లాంటి మాటలు వదులుతున్నారు. బీజేపీ పెద్ద లీడర్ ఓ మేకప్‌మేన్ అని.. అతని టేబుల్ సాఫ్ చేసే వాళ్లకే పదవులు ఇస్తున్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. గౌతమ్‌రావును ఎమ్మెల్సీ కేండిడేట్‌గా ఎంపిక చేయడంపై రాజాసింగ్ కస్సుమన్నారు. అన్నిపదవులు మీవాళ్లకేనా? బీజేపీలో సీనియర్లు, కార్యకర్తలు లేరా? అంటూ కిషన్‌రెడ్డిపై డైరెక్ట్ అటాక్ చేశారు. ఇక, స్టేట్ బీజేపీ అధ్యక్షుడి ఎంపికపైనా తరుచూ కాంట్రవర్సీ కామెంట్స్ చేస్తుంటారు. ముఖ్యమంత్రులతో బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసే వారికి కాకుండా.. నిఖార్సైన కాషాయ లీడర్లకు, ప్రజల కోసం పోరాటం చేసే వారికే ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వాలంటూ రచ్చ రాజేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో తనపై పీడీ యాక్ట్ పెట్టి జైల్లో పెట్టడం వెనుకా.. తమ పార్టీ పెద్దలే ఉన్నారని కూడా కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు. ఇలా రెగ్యులర్‌గా కమలం పార్టీలో కలకలం రేపే రాజాసింగ్‌కు బండి సంజయ్ లాంటి బిగ్ లీడర్ సరిలేరు నీకెవ్వరూ అనే రేంజ్‌లో కితాబు ఇవ్వడం బీజేపీలో ఆసక్తిగా మారింది.

శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం పాతబస్తీలో వేలాదిమందితో భారీ శోభయాత్ర చేపట్టారు రాజాసింగ్. ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చినా ఇవ్వకున్నా.. శోభయాత్ర విషయంలో తగ్గేదేలే అని తేల్చి చెప్పారు. శాంతిభద్రతల సమస్యంటూ పోలీసులు టెన్షన్ పడుతున్నారు. పార్టీ తరఫున రాజాసింగ్‌కు ఎలాంటి సపోర్ట్ లేకున్నా.. ఆయన తన సొంత ఇమేజ్‌తో పాతబస్తీలో మజ్లిస్ పార్టీ ముందు తొడగొట్టాలని చూస్తున్నారు. జై శ్రీరాం.. జై బీజేపీ.. జై యోగి.. జై మోదీ నినాదంతో రాజాసింగ్ ఓల్డ్ సిటీ హీరోగా నిలుస్తున్నారు. ఆయనలోని కరుడుగట్టిన హిందుత్వ భావాజాలం వల్లే.. రాజాసింగ్‌ను పార్టీ అధిష్టానం సైతం ఏమీ అనలేక పోతోంది. లేదంటేనా.. కిషన్‌రెడ్డి ఎప్పుడో తొక్కేసేవారని పార్టీ వర్గాలే అంటున్నాయి. గతంలో ముస్లింలపై ఓ కాంట్రవర్సీ కామెంట్ చేయగా.. ఆయన్ను పార్టీ నుంచి కొన్ని నెలలు సస్పెండ్ చేశారు. ఎన్నికల ముందు మళ్లీ కాషాయ టికెట్ ఇచ్చి.. పాతబస్తీలో బీజేపీకి రాజాసింగ్ మినహా మరెవరూ దిక్కులేరని చెప్పకనే చెప్పారు. అలా సోలోగా ఎదిగి.. బండి సంజయ్‌తో సో బెటర్ లీడర్ అనిపించుకునే స్థాయికి చేరారు రాజాసింగ్.

బండి సంజయ్ కావాలనే రాజాసింగ్‌ను ప్రమోట్ చేస్తున్నారా? అనే డౌట్ కూడా లేకపోలేదు. తెలంగాణ బీజేపీలో తీవ్ర వర్గపోరు నడుస్తోందనేది ఓపెన్ సీక్రెట్. కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు లాంటి వాళ్లు ఓ టీమ్ అంటారు. బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, రాజాసింగ్ తదితరులు మరో వర్గంగా ముద్ర పడ్డారు. బండి సంజయ్ తరఫున రాజాసింగ్ గట్టిగా మాట్లాడుతుంటారు. అసలే ఫైర్ బ్రాండ్ లీడర్ కావడంతో ఆయన నోటికి కంట్రోల్ ఉండదు. కిషన్‌రెడ్డి మెతక లీడర్ అని.. ఆయన అధ్యక్షుడిగా ఉంటే తెలంగాణలో బీజేపీ బలపడే ఛాన్సే లేదని గతంలోనే రాజాసింగ్ రచ్చ చేశారు. తాజాగా, అధ్యక్ష మార్పు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో రాజాసింగ్ మళ్లీ యాక్టివ్ అయ్యారు. బండి సంజయ్‌కు అనుకూలంగా స్టేట్‌మెంట్స్ పాస్ చేస్తున్నారు. అటు, కిషన్‌రెడ్డి మాత్రం ఈటల రాజేందర్‌కు కిరీటం కట్టబెట్టాలని గట్టిగా ట్రై చేస్తున్నారట. ఇలాంటి సందర్భంలో కిషన్‌రెడ్డిని రాజాసింగ్ కార్నర్ చేస్తుండటం.. రాజాసింగ్‌కు ఎవరూ సాటిలేరు అంటూ బండి సంజయ్ అతన్ని పొగుడుతుండటంతో.. కాషాయ దళంలో కలకలం నెలకొంది.

# ఎండు గంజాయి పట్టివేత





సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా/మునిపల్లి మండలం సోమవారం నాడు ఉదయం 8.30 గంటల సమయంలో జహీరాబాద్ వైపు నుండి హైదరాబాద్ వైపునకు యాక్టివా స్కూటీ నెంబర్. టీజీ 08 జి 5971 గల దాని మీద ఇద్దరు వ్యక్తులు ఎండు గంజాయిని రవాణా చేస్తున్నారు అని నమ్మదగిన సమాచారంతో,ఎస్సై ఏం రాజేష్ నాయక్, సిబ్బంది ఎండి.హనీఫ్,పాండు,తుకారం,దత్తు, సునీల్ లము కంకోల్ టోల్ ప్లాజా వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా,యాక్టివా స్కూటీ రాగా వెహికల్ ను పోలీస్ వారు ఆపి తనిఖీ చేయగా అందులో ఎండు గంజాయి ఉండగా,వారిని విచారించగా వారి పేర్లు మమ్మద్ అయూబ్ అలీ, షేక్ సమీర్ అని తెలిపినారు, ఈ గంజాయిని బీదర్ లో ఇరానీ గల్లీలో ఇర్ఫాన్ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసినామని తెలిపినారు,ఇట్టి విషయంలో మునిపల్లి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి,నేరస్తులపై కేసు నమోదు చేసి జైలుకు తరలించారు,కేసులో నేరస్తులను పట్టుకొనుటకు మరియు వారి నుండి 120 గ్రాముల గాంజాను స్వాధీన పడుచుకుంటకు ,చాకచక్యంగా వివరించిన పోలీస్ సిబ్బందిని కొండాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి వెంకటేష్ అభినందించారు

# సిటలో ఆగని డ్రగ్స్ దందా

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 7, హైదరాబాద్ నగరంలో డ్రగ్స్‌కు ఏమాత్రం అడ్డుకట్ట పడడంలేదు. దాంతో.. డ్రగ్స్ చైన్ లింకులకు బ్రేకులు వేసే పనిలో పడ్డారు తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు, పోలీసులు.. డ్రగ్స్ సప్లయ్ చైన్‌లో నైజీరియన్లు కీలకంగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించి.. వారికి చెక్ పెట్టారు. డ్రగ్స్ విక్రయం ద్వారా వచ్చిన డబ్బును విదేశాలకు హవాలా మార్గంలో పంపిస్తున్న గ్యాంగ్కు చెందిన ముగ్గురు నైజీరియన్లను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.12.5 లక్షల విలువైన ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య వెల్లడించారు.. ఈ ముఠాపై గత మూడు నెలలకుపైగా నిఘా పెట్టినట్లు వెల్లడించారు. డ్రగ్స్ తీసుకున్నాక చెల్లింపులు జరుపుతున్నట్లు గుర్తించామని, వీటిని డెలివరీ చేసేందుకు అమ్మాయిలను ఉపయోగిస్తున్నట్లు దర్యాప్తులో తెలిసిందన్నారు.టోలీచౌకి ప్రాంతంలో డ్రగ్స్ డెలివరీ చేసిన యువతిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా.. సంచలన విషయాలు వెలుగు చూశాయన్నారు.. డ్రగ్స్ ముఠా సభ్యులు ఆ యువతికి రూ.50,000 ఇచ్చినట్లు వెల్లడించారు. వారితోనే డైరక్ట్ డీల్ చేసి.. డ్రగ్స్ సరఫరా చేస్తున్నారన్నారు. ఈ డ్రగ్స్ మొత్తం విదేశాల్లోనే తయారు అవుతున్నాయన్నారు. గత 5 సంవత్సరాలుగా డ్రగ్స్ ద్వారా నైజీరియాకు వెళ్లిన డబ్బుల వివరాలు సేకరించామని, భారత్‌తో పాటు అమెరికాలోనూ నైజీరియన్లు డ్రగ్స్ సప్లై చేస్తున్నారని తెలిపారు.డ్రగ్స్ కావాలని కస్టమర్లు డబ్బులు చెల్లించే లావాదేవీల ద్వారా నిందితులను పట్టుకున్నామన్నారు. కస్టమర్లు డబ్బులు చెల్లించేందుకు 15 మంది యువతుల బ్యాంక్ ఖాతాలు ఇచ్చారని, అమెరికా యువతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు గుర్తించామని శాండిల్య తెలిపారు. 5 సంవత్సరాల్లో డ్రగ్స్ కోసం భారత్, అమెరికా, నైజీరియన్ల మధ్య కోట్ల రూపాయలు లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. అమెరికా నుంచి డబ్బులు నేరుగా నైజీరియాకు వెళ్లకుండా మొదట భారత్‌కు పంపిస్తారని, ఇక్కడి నుంచి హవాలా మార్గంలో నైజీరియాకు తీసుకెళ్తారని తెలిపారు. డ్రగ్స్ మొత్తం విదేశాల్లోనే తయారు అవుతున్నాయని, మన దేశంలో చాలా తక్కువ తయారవుతున్నట్లు సందీప్ శాండిల్య వివరించారు.దేశంలోనే తొలిసారి డ్రగ్స్ విక్రయాలు, డబ్బుల పంపిణీపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ రూపేష్ తెలిపారు. ఇండియాతో పాటు అమెరికాలోనూ నైజీరియన్లు డ్రగ్స్ సప్లయ్ చేస్తున్నారన్నారు. అయితే.. అమెరికా అధికారులకు చిక్కకుండా భారత్‌లోని అకౌంట్లకు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారని వెల్లడించారు. హవాలా మార్గంలో డబ్బులు ఇండియాకు డబ్బులు పంపి.. ఇక్కడి నుంచి నైజీరియాకి పేమెంట్లు చేస్తున్నట్లు గుర్తించామన్నారు

# హైదరాబాద్‌లో బీజేపీ వెర్సస్ ఎంఐఎం..

## కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతు ఎవరికి..?

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 7,హైదరాబాద్‌లో లోకల్‌బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల వేడి రాజుకుంది. పువ్వు పార్టీ-పతంగి పార్టీ సై అంటే సై అంటున్నాయి. చివరి నిమిషంలో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలోకి దిగింది బీజేపీ.. గెలిచేందుకు తగినంత బలం లేకపోయినా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తామని కొద్దిరోజుల క్రితమే ప్రకటించిన బీజేపీ నేతలు.. నామినేషన్ల చివరి రోజు అభ్యర్థిని ప్రకటించింది. పార్టీ నేత గౌతమ్‌రావును ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దింపింది. పార్టీ కార్యకర్తగా ఉన్న తనకు ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం దక్కిందని.. ఈ ఎన్నికల్లో తాము ఎలా గెలుస్తామో ముందు ముందు తెలుస్తుందని గౌతమ్ రావు అన్నారు. పార్టీ నేతలతో కలిసి నామినేషన్ దాఖలు చేశారుమరోవైపు గౌతమ్‌రావు ఎంపికపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో అభ్యర్థులే లేరా అని ప్రశ్నించారు. అధిష్ఠానానికి సీనియర్లు, కార్యకర్తలు కనబడలేదా ? అని కామెంట్ చేశారు. అయితే గౌతమ్‌రావు అభ్యర్థిత్వంపై అభ్యంతరం వ్యక్తం చేసిన రాజాసింగ్‌తో మాట్లాడతామని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారుమరోవైపు ఈ ఎమ్మెల్సీ ఎన్నికతో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫెవికాల్ బంధం బట్టబయలైందని ఆరోపించారు కేంద్రమంత్రి బండి సంజయ్. మొన్న డీలిమిటేషన్‌తో ఏకమైన ఈ రెండు పార్టీలు.. పార్లమెంట్‌లో వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశాయన్నారు. లేటెస్ట్‌గా మజ్లిస్‌ను గెలిపించేందుకు ఈ రెండు పార్టీలు ఎన్నికలకు దూరంగా ఉన్నాయని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు ఇదే నిదర్శనమన్నారు.

ఎంఐఎం అభ్యర్థిగా మిర్జా రియాజ్ ఉల్ హసన్

ఎంఐఎం తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా మిర్జా రియాజ్ ఉల్ హసన్ నామినేషన్ దాఖలు చేశారు. గతంలో ఎమ్మెల్సీ, కార్పొరేటర్‌గా పనిచేసిన మిర్జా.. మరోసారి ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఇక ఈ ఎన్నికల్లో తమ గెలుపు లాంఛనమే అని ఎంఐఎం ధీమా వ్యక్తం చేసింది.

మొత్తం 112 మందికి ఓటు హక్కు

ఈ ఎమ్మెల్సీ ఎన్నికల బరి నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ తప్పుకోవడంతో పోటీ ఎంఐఎం, బీజేపీ మధ్యే ఉండబోతోంది. ఈ ఎన్నికల్లో మొత్తం 112 మంది నేతలకు ఓటు హక్కు ఉంది. ఇందులో 81 మంది కార్పొరేటర్లు, 15 మంది ఎమ్మెల్యేలు, 9 మంది ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్సీలు ఉన్నారు. ఇక పార్టీలవారీగా బలాబలాలు చూస్తే కాంగ్రెస్‌కు 14, ఎంఐఎంకు 49, బీఆర్ఎస్‌కు 24, బీజేపీకి 25 సభ్యుల బలం ఉంది. ఈ ఎన్నికకు సంబంధించిన పోలింగ్ ఏప్రిల్ 23న జరగనుంది.

# అదిలాబాద్ ఎయిర్ పోర్టు అడుగులు

అదిలాబాద్ ప్రజాబలం ప్రతినిదిఏప్రిల్ 7, విమానాశ్రయం ఏర్పాటు కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆదిలాబాద్ వాసుల కలలు త్వరలోనే ఫలించబోతున్నాయి. ఆదిలాబాద్‌లోని రక్షణశాఖకు సంబంధించిన వైమానిక విమానాశ్రయంలో.. పౌరవిమానయాన సేవలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో వాయుసేన శిక్షణ సంస్థను ఏర్పాటు చేయబోతున్నామని, దీంతో పాటు.. పౌర విమాన సేవల కోసం ఉమ్మడి కార్యాచరణ చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నట్లు ఆయన క్లారిటీ ఇచ్చారు.స్థానిక ప్రజలు, పలు పార్టీల నాయకుల నుంచి కొంతకాలంగా వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ 29 జనవరి, 2025 నాడు లేఖ రాశామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. వ్యక్తిగతంగా కలిసి ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించిన భూములను ప్రజావసరాలకు సద్వినియోగం చేసేలా చొరవ తీసుకోవాలని కోరామని అన్నారు. దీనిపై వారు రక్షణ శాఖ అధికారులతో చర్చించిన తర్వాత సానుకూల నిర్ణయాన్ని తెలియజేస్తూ నిన్న లేఖ రాశారని చెప్పుకొచ్చారు. రాజ్‌నాథ్ సింగ్ సానుకూల స్పందనను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఇందుకుగానూ ప్రధాని నరేంద్రమోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని చెప్పారు.'పత్తి వ్యాపారానికి, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు ఆదిలాబాద్ ప్రధానమైన కేంద్రంగా ఉంది. దీంతో ఆదిలాబాద్ తో పాటుగా చుట్టు పక్కల ప్రాంతాల ప్రజల నుంచి.. విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసే విషయంలో చొరవ తీసుకోవాలని దశాబ్దాలుగా డిమాండ్ వినిపిస్తోంది. దీనిపై నేను 7 జూలై 2022, 15 ఫిబ్రవరి 2023నాడు నాటి ముఖ్యమంత్రికి లేఖలు రాశాం. ఐదేళ్లుగా ఈ విషయంపై పదే పదే నేను ప్రస్తావించాను. అయినా రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదు' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.'అటు, ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే విమానయాన సేవలను ప్రారంభించేందుకు అవసరమైన ప్రక్రియను ప్రారంభిస్తామని 2021 అక్టోబర్ లో నాటి పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కూడా నాటి సీఎంకి లేఖ రాశారు. కానీ దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. కానీ ప్రజల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని.. వారి నుంచి వస్తున్న విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని.. నేను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో, పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడుకి లేఖలు రాయడంతో పాటుగా వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేశాను' అని చెప్పారు.

వరంగల్ విమానాశ్రయానికి అనుమతులు లభించడంతో.. విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పూర్తి చేసి ఇస్తే.. ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణ పనులు కూడా వేగవంతం చేసేందుకు వీలవుతుంది. తద్వారా వీలైనంత త్వరగానే.. వరంగల్ ప్రజల స్వప్నం సాకారం కానుంది. గత నెలలో.. వరంగల్ విమానాశ్రయం ఏర్పాటు, ఇందుకు సంబంధించిన పురోగతి తదితర విషయాలను నేను, రామ్మోహన్ నాయుడు సంయుక్త మీడియా సమావేశంలో వెల్లడించాం' అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.రీజనల్ కనెక్టివిటీ స్కీమ్ ? ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్ పథకంలో భాగంగా.. దాదాపు 620 రూట్లలో ఇప్పటికే హైదరాబాద్‌కు 60 రూట్స్ (10%) ఆపరేషన్‌లో ఉన్నాయి. వరంగల్, ఆదిలాబాద్‌లో కూడా విమానాశ్రయాల సేవలు ప్రారంభిస్తే తెలంగాణకు ఉడాన్ కింద మరికొన్ని రూట్స్ అందుబాటులోకి రానున్నాయి. ఇది ప్రజల ప్రయాణంతో పాటుగా.. ఈ ప్రాంతంలో వాణిజ్యాభివృద్ధికి కూడా తోడ్పడనుంది' అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.ఆదిలాబాద్‌లో గతంలోనే విమానాశ్రయం ఉండేది. దీన్ని సైనిక అవసరాల కోసం మాత్రమే వినియోగించేవారు. కాలక్రమేణా.. వివిధ కారణాలతో రక్షణ శాఖ కార్యకలాపాలు కూడా ఆగిపోయాయి. ఇప్పుడు ఈ విమానాశ్రయాన్ని తిరిగి యాక్టివేట్ చేయడం రక్షణశాఖకు, పౌర సేవలకు ఎంతో ఉపయోగపడనుంది. తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి పట్ల నరేంద్రమోదీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనం. విమానాశ్రయాల ఏర్పాటు వల్ల మన వ్యవసాయ ఉత్పత్తులు.. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లను చేరుకునేందుకు మార్గం సుగమం కానుంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ఆయా విమానాశ్రయాల ఏర్పాటుకు అవసరమైన భూమిని సేకరించడంతో పాటుగా సంపూర్ణ సహకారం అందిస్తే.. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలు వీలైనంత త్వరగా ప్రజలకు సేవలందిస్తాయి' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# పోలీసుల అదుపులో ఆహ్మద్ బాష

కడప మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాష సోదరుడు అహ్మద్ భాషా కడప పోలీసుల అదుపులో వున్నట్లు సమాచారం. అహ్మద్ బాషాను కడప పోలీసులు ఆదివారం ముంబై లో అరెస్ట్ చేసారు. సోమవారం ఉదయం భద్రత నడుమ కడపకు తెచ్చారు. నగర శివారులోని పోలీసు శిక్షణ కేంద్రంలో ఆయనను విచారిస్తున్నట్లు సమాచారం

# పేదవారి కడుపునింపేలా కాంగ్రెస్ పాలన..ప్రణవ్

**- రేషన్ కార్డు లబ్దిదారుని ఇంటికి స్వయంగా వెళ్లి సహపంక్తి భోజనం చేసిన ప్రణవ్.**

**- ప్రణవ్ రాకతో సంతోషాన్ని వ్యక్తం చేసిన ఇందిరానగర్ వాసులు.**

**- సన్నాలకు కేరాఫ్ అడ్రస్ తెలంగాణ.**





**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 7**రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రజల నుంచి ఊహించని స్పందన కనబడుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున హుజురాబాద్ పట్టణ పరిధిలోని 13వ వార్డు ఇందిరానగర్ లోని రేషన్ కార్డు లబ్ధిదారుడు పోతుల శ్రీవాణి-శ్రీనివాస్ ఇంటికి భోజనానికి ఆహ్వానించగా వారి ఇంటికి ప్రణవ్ వెళ్ళారు.ప్రణవ్ రాకతో ఆ కుటుంబం సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఇన్నేళ్లుగా తమ ఇంటికి ఎ రాజకీయ నాయకుడు రాలేదని స్వయంగా ప్రణవ్ మా ఇంటికి రావడం ద్వారా నిజమైన పండుగ వచ్చిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం వారి కుటుంబంతో సహపంక్తి భోజనం చేశారు.రేషన్ కార్డులో వచ్చిన సన్న బియ్యాన్ని లబ్దిదారులు వంట చేసి ప్రణవ్ కు వడ్డించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల కష్టాలు తీర్చే పార్టీ అని,ప్రభుత్వం ఇచ్చే సన్నబియ్యతో భోజనం చేయడం సంతోషాన్ని కలిగించిందని,ధనిక వర్గాలు తినే సన్న బియ్యం నిరుపేద గడపల్లో కూడా వండడం గొప్ప విషయమని అన్నారు.గతంలో దొడ్డు బియ్యం ఇస్తే లబ్దిదారులు అమ్ముకునే పరిస్థితి ఉండేదని,ఇప్పుడు రేషన్ షాపులో సన్నబియ్యం కోసం పోటీ పడుతున్నారని,పథకం ప్రవేశపెట్టిన వారం రోజులలోపే 95% మంది సన్నబియ్యం తీసుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఉచిత సన్నబియ్యం కొనసాగుతుందని,దేశ చరిత్రలో నిలిచిపోయే పథకమని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు ఆదుకుంటూ సంక్షేమ పథకాలైన సన్నబియ్యం,గృహ జ్యోతి,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,500 కే సిలెండర్ లాంటి పథకాల ద్వారా ఒక్కో రేషన్ కార్డు లబ్దిదారులకు నెలకు 2500 వరకు ఆదా జరుగుతుందని అన్నారు.ఇలాంటి మంచి పథకాలు కొనసాగిస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞత తెలిపారు.

## ప్రీస్కూల్ మేళ



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 7** హుజురాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని జమ్మికుంట మండలంలోని ఆబాధి జమ్మికుంట అంగన్వాడి సెంటర్ నందు ఏప్రిల్ మాసం సందర్భంగా సంవత్సరంలో మొత్తం అంగన్వాడి సెంటర్ నందు జరిగే ప్రీ స్కూల్ కార్యక్రమాలు, ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల మానసిక, శారీరక నైపుణ్యాలను ప్రదర్శింపజేసి, ప్రైవేట్ స్కూల్స్ కు దీటుగా నర్సరీ ఎల్కేజీ యూకేజీ ఇంగ్లీష్ మీడియం చెప్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతామని అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల అభివృద్ధి నివేదిక కార్డులను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు సూపర్వైజర్ శిరీష అంగన్వాడీ టీచర్లు ఎన్ రాజేశ్వరి, ఎం కవిత ఆశా వర్కర్లు బి రమాదేవి డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నుల పంపిణీ

## యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 7** యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని మాచనపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో 6,7,8 తరగతులు తదువుతున్న విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, స్కెల్ విద్యార్థులకు ఉపయోగపడే పలు వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా పర్లపల్లి నాగరాజు గారు మాట్లాడుతూ చదువుతోనే బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకోవచ్చని విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని అని అన్నారు. అదే విధంగా కరీంనగర్ జిల్లాలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు.ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించే విధంగా బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి సందీప్, కాంగ్రెస్ నాయకులు గుర్రపు సంపత్ రెడ్డి, బండ రజిని రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యలు పరిష్కారం

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## మొత్తం 155 దరఖాస్తుల స్వీకరణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ -07 (ప్రజా బలం ప్రతినిధి)**ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 155 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ 51, సిరిసిల్ల మున్సిపల్ 09, డి ఆర్ డి ఏకు 36, మున్సిపల్ కమిషనర్ వేములవాడ కు 4, హౌసింగ్ శాఖ 14, ఉపాధి కల్పన శాఖకు 8, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కు 1, పంచాయతీ రాజ్ శాఖకు 15, విద్యాశాఖకు 12, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఎస్పి ఆఫీస్, ఎస్ డీ సీ కి ఒకటి చొప్పున, జిల్లా వైద్యాధికారికి 2 వచ్చాయి.ప్రజావాణిలో డీఆర్డీ ఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హద్దు రాళ్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## -ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 7:** మందమర్రి మండంలోని తుర్కపల్లి గ్రామంలో నాకున్న 205 సర్వే నెంబర్లో గల 3.5 గుంటల ( అక్షరాల మూడున్నర గుంటలు) ల భూమి సరిహద్దు రాళ్ళను తొలగించిన సారంగపల్లి మాజీ గ్రామసర్పంచ్ భర్త ఫిరోజ్ పై, ఇదే అదునగా భావించి అతని భూమి సరిహద్దులు దాటి, నాకున్న భూమిలోకి చొచ్చుకుని వచ్చి ఫెన్సింగ్ వేసిన ఆవుల రమేష్, ఆవుల బక్కయ్య లపై చట్టపరమమైన చర్యలు తీసుకోవాలని అలాగే నా భూమి సరిహద్దులు నిర్ణయించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో బాధితుడు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే ప్రాణహిత కాలనీ చెందిన మంద పద్మ భర్త వీరేశం గౌడ్ లు మండల పరిధి తుర్కపల్లి గ్రామంలో భూమి ఉందని నాభూమిలో సారంగపల్లి మాజీ గ్రామసర్పంచ్ భర్త ఫిరోజ్ చెట్ల తొలగింపులో భాగంగా ట్రాక్టర్తో దున్ని నా భూమిలోని సరిహద్దు రాళ్ళను చెరిపేశాడన్నారు. ఇదే అదునుగా, అవకాశంగా భావించిన ఆవుల రమేష్ ( గొల్ల కులస్థుడు ) తుర్కపల్లి గ్రామస్థుడు, తన హద్దులు దాటారన్నారు. ఈ నేపధ్యంలో చట్టబద్దంగా నాకున్న సరిహద్దులు మళ్ళీ కల్పించాలని కోరుతూ ప్రజావాణీలో, మీ సేవలో ప్రభుత్వ నిబంధనల మేరకు రుసుం కూడా చెల్లించి దరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. భూమిపై గ్రామ ప్రజలను విచారించి రెవన్యూ అధికారులు మరియు పోలీసు వారి సమన్వయంతో దర్యాప్తు జరిపి, నా భూమి సరిహద్దులు నిర్ణయించి నాకు తగిన న్యాయం చేయాలని కోరారు.

## ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్సలను అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు





**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా.**.సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ మాత, శిశు సంరక్షణ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని ఎస్ఎన్ సియు,పోస్ట్ ఆపరేషన్, ఇంజక్షన్ వార్డులను పరిశీలించి రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన వైద్య చికిత్సలు, సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. సాధారణ ప్రసవాలను సంఖ్యను పెంచాలని, ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగేలా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి,నిరంతరం పరిశుభ్రతను పాటించాలన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అవుట్ పోస్ట్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై రోగులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ఆసుపత్రి వైద్యులు డా.సరోజ, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యకరమైన ఆరంభాలు ఆశాజనక భవితవ్యాలు ,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07** : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా"ఆరోగ్యకరమైన ఆరంభాలు ఆశాజనక భవితవ్యాలు" అనే నినాదంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కార్యక్రమ గోడప్రతులను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్రావు, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్రజ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, ముఖ్య ప్రణాళిక అధికారి జి.సత్యం, అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...1948 ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేయబడినందున ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పునరుత్పత్తి శాతం తగ్గుతుందని, ఈ పరిస్థితి ఆందోళన స్థాయిలో ఉన్నందున మాతా శిశు సంరక్షణ అత్యంత ముఖ్యమైన అంశంగా తీసుకొని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. తల్లి-బిడ్డ లను ఒకే యూనిట్గా తీసుకొని సేవలు అందించాలని, దేశ సుస్థిర, సుసంపన్న భవిష్యత్తు నిర్మాణానికి, మానవ జాతి మనుగడకు తల్లి-బిడ్డలు అత్యవసరమని, మాతృ, నవజాత శిశువులు,5 సంవత్సరాల లోపు పిల్లల మరణాలను తగ్గించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.నాణ్యమైన ప్రసూతి సంరక్షణ, స్త్రీకి సురక్షిత గర్భధారణ, ఆరోగ్యకరమైన ప్రసవం ప్రాథమిక హక్కులు అని, ఆరోగ్యంగా పుట్టిన బిడ్డ ఆరోగ్యకరమైన వారిగా, యువతగా మనకు కనిపిస్తుందని, ఒక దేశం అభివృద్ధి చెందిందని చెప్పే ప్రాతిపదిక ఆ దేశపు శిశు మరణాల రేటుపై ఆధారపడి ఉంటుందని తెలిపారు.మాతా శిశు మరణాలను నివారించేందుకు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడం, ఆరోగ్య కార్యకర్తలకు, వైద్యులకు శిక్షణ అందించడం, అందుబాటులో ఆరోగ్య కేంద్రాలు,నాణ్యమైన ప్రసవ పూర్వ సేవలు, గర్భిణీగా ఉన్నప్పుడు 16-22 వారాల మధ్య టిఫా స్కాన్ చేయడం ద్వారా గర్భస్థ పిండం పెరుగుదల, సమస్యలను ముందుగా గుర్తించవచ్చని,జిల్లాలో అల్ట్రాసౌండ్,రక్త,మూత్ర పరీక్షలు, రక్తపోటు, రక్తంలో చక్కర శాతం, హెచ్.బి., ఎ.జి.,హెచ్.ఐ.వి.పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రసవం అనంతరం వైద్య సేవలు అందిస్తున్నామని, నవజాత శిశువు సంరక్షణ కోసం పుట్టిన వెంటనే వీలైనంత త్వరగా తల్లి పాలు అందించడంతో పాటు బిడ్డ శరీర ఉష్ణోగ్రత కాపాడటం, బొడ్డు తాడు సంరక్షణ చర్యలు చేపడుతూ చిన్న పిల్లల వైద్య నిపుణుల ద్వారా సేవలు అందిస్తున్నామని అన్నారు. కుటుంబ నియంత్రణలో మహిళలు తమ పునరుత్పత్తి,ఆరోగ్యం గురించి సమాచారంతో పాటు కుటుంబ నియంత్రణ సేవలు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. మాతా శిశు సంరక్షణలో దేశంలో తెలంగాణ, రాష్ట్రంలో మంచిర్యాల జిల్లా ముందు స్థానంలో ఉందని,జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా చేపట్టిన ఆరోగ్య కార్యక్రమాలలో తల్లి-బిడ్డ ఆరోగ్యంలో ఎంతో మార్పు వచ్చిందని, ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభయాన్, జనని శిశు సంరక్షణ, జనని సురక్షయోజన,ఆరోగ్యలక్ష్మి, రాష్ట్రీయ బాల స్వాస్త, సురక్షిత మాతృత్వం కార్యక్రమాల ద్వారా సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం,సిజేరియన్లను తగ్గించడం,నవజాత శిశు సంరక్షణ కోసం ప్రత్యేక ఎస్.ఎన్.సి. యు.జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం,హైరిస్క్ గర్భవతులను గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరు ప్రభుత్వ ఆసుపత్రులలో, ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా వైద్య సేవలు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు అనిత,ప్రసాద్, కృపాబాయి,సీతారామ రాజు,మాస్మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మామిడిపల్లి గ్రామంలో చోరీ, 8 తులాల బంగారం,20 తులాల వెండి ఎత్తుకెళ్లిన దొంగలు.

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి.



**వేములవాడ/ కొనరావుపేట ( ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో జరిగిన చోరీ లో 8 తులాల బంగారం,20 కులాల వెండి పట్టగొలుసులు గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మామిడిపల్లి గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ బి అనే మహిళ తన భర్త చనిపోవడంతో ఒంటరిగా ఉంటుంది. ఈ క్రమంలో ఈ నెల మూడవ తేదీన అదే గ్రామంలో నివాసం ఉంటున్న తన పెద్ద కుమారుడు అబ్దుల్ ఇంటికి వెళ్లి అక్కడే ఉండిపోయింది. తాళం వేసిన ఇల్లును గమనించిన దొంగలు ఇదే అదునుగా భావించి ఈ నెల నాలుగున రాత్రి సమయంలో తాళం పగలగొట్టి ఇంట్లో చొరబడ్డారు. ఇంట్లో ఉన్న వస్తువులను చిందరవందరగా చేయడంతో పాటు తాళం వేసి ఉన్న బీరువాను తెరిచి అందులో ఉన్న ఎనిమిది తులాల బంగారు ఆభరణాలు, పెద్ద గొలుసు, చెవుల కమ్మలు, చెవుల దుద్దులతో పాటు, 20 తులాల వెండి పట్టగొలుసులు అపహరించారు. ఆదివారం ఇంటి పక్కన ఉన్న చిన్న కోడలు కిందపడి ఉన్న తాళమును చూసి తన భర్త షబ్బీర్ కు సమాచారం అందించింది. వెంటనే షబ్బీర్ తన కుటుంబ సభ్యులతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. బాధితురాలు షేక్ హుస్సేన్ బి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల నాలుగున షేక్ హుస్సేన్ బి ఇంటికి సమీపంలో మరో మహిళ నిమ్మ రాజుల లక్ష్మి ఇంటి తాళం కూడా పగలగొట్టారు.

## పండితాపురం పశువుల సంతలో సౌకర్యాలు కల్పించాలని వినతి

### ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పిస్తున్న పండితాపురం గ్రామస్తులు



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 7 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్దదైన సంతగా పేరుపొందిన కామేపల్లి మండలం పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత ఈ సంవత్సరం రెండు కోట్ల 42 లక్షల 30 వేల రూపాయలకు వేలం నిర్వహించబడింది. ఇంత పెద్ద ఎత్తున సంతకు నిధులు తద్వారా గ్రామపంచాయతీకి ఆదాయం ఉన్నప్పటికీ సంతలో కనీస సౌకర్యాలు లేకపోవడం గమనార్హం ఈ విషయంపై పండితాపురం గ్రామస్తులు సోమవారం నాడు కామేపల్లి ఎంపీడీవో కు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు సంతకు మంగళవారం రాత్రి పూట పశువులను రైతులు బేరగాళ్లు తీసుకొని రావడం వల్ల విద్యుత్ సౌకర్యం సరిగా లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని నీరు సౌకర్యం సరిగా లేకపోవడం వలన ఎప్పుడో ఉన్న పాత నల్లాల నుండి నీరు రాకపోవడం, ఎప్పుడో వేసిన బోరు తప్ప మళ్ళీ కొత్తగా పెరుగుతున్న జనాభాకు నీటి సౌకర్యం అందకపోవడం వలన పశువులు జీవాలు ప్రజలు అవస్థలు పడుతున్నారు. వేసవికాలంలో ఇంకా చాలా దారుణమైన పరిస్థితి ఉందని వివరించినట్లు తెలిపారు ఇంకా రెండు బోర్లు వేసి నల్లాలు, హౌస్ లు కట్టించాలని, అంతేకాకుండా సంతలో తరచుగా జేబు దొంగతనాలు, మరియు పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగలించడం జరుగుతూ ఉంది. రోడ్లపై దుకాణాలు పెట్టడం వలన ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగి ప్రమాదాలు జరుగుచున్నవని, పోలీస్ వారి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారం ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని లిఖిత పూర్వకంగా ఇచ్చిన వినతి పత్రంపై ఎంపీడీవో స్పందించి సత్వరమే పశువుల సంతలోని సౌకర్యాలను మెరుగుపరచగలమని, సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తెలిపినట్లుగా గ్రామస్తులు వివరించారు ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య గుగులోత్ రవి మరియు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ పోస్టర్ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో12-04-2025 శనివారం రోజున జరుగు బ్రహ్మోత్సవ పోస్టర్ను ఆవిష్కరించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వా విప్ ఆది శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ సంపేట గంగరాజు, వైస్ చైర్మన్ పొన్నం బాలయ్య, నరెడ్ల రాఘవరెడ్డి, కమిటీ సభ్యులు కోడం గంగాధర్, పొన్నం మల్లేశం, సోయినేని రాజు, ఎగుర్ల పరిషయ్య, పొన్నం నాగేందర్, ఆలయ అర్చకులు కార్తీక్, వకుళాభరణం శ్రీనివాస్, సంఘ స్వామి యాదవ్, వంగపల్లి మల్లేశం, బండ శ్రీనివాస్ యాదవ్, పొన్నం రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



**అదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి** సోమవారం ప్రజావాణి లో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజాఫిర్యాదులలో భాగంగా వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా 111 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందనీ అన్నారు.

గతంలో ఎలుగుబంటి దాడిలో గాయపడిన తలమడుగు మండలం లోని వ్యక్తికి 5 లక్షల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ రాజర్షి షా గ్రీవెన్స్ లో అందజేశారు.

వివిధ శాఖలకు సంబంధించి విద్యా, వైద్యం, మున్సిపల్, %వు ంఎ% కార్పోరేషన్, విద్యుత్తు, పంచాయితి, రెవెన్యు, మహిళా శిశు సంక్షేమ శాఖ, తదితర శాఖల నుండి దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

## ప్రాచీన కలలకు జీవం పోస్తున్న రంగస్థలం కళాకారులను సన్మానించిన రాష్ట్ర కన్వీనర్ ఎల్లా పోశెట్టి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పోరండ్ల గ్రామంలో హనుమాన్ దేవాలయం ముందు శ్రీ రామాంజనేయ కళాబృందం చిరుతల రామాయణం నాటక ప్రదర్శన కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ ఎల్లా పోశెట్టి జ్యోతి ప్రజ్వలన చేసి నాటక ప్రదర్శనను ప్రారంభించారు.

నాటక ప్రదర్శన అనంతరం రంగస్థల కళాకారులను ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. రాష్ట్ర కన్వీనర్ ఎలా పోశెట్టి మాట్లాడుతూ రెండు రోజులపాటు చిరుతల రామాయణం నాటక ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పోరండ్ల గ్రామం తో పాటు ఇతర గ్రామాల నుండి విచ్చేసిన గ్రామాల ప్రజల కు, కళాకారుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతూ ప్రాచీన కలలు కనుమరుగవుతున్న సమయంలో రంగస్థలం కళాకారులు ఏకమై ప్రాచీన కళలకు జీవం పోయాలని కళాకారుల అందరికీ కళాభివందనాలు తెలియజేశారు.

తెలంగాణ ఉద్యమ సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొజ్జ ఎల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు మురళి మధు, మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ - ఉమా, మాజీ సర్పంచ్ వార్డ్ మెంబర్స్ కు జిల్లా కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోరాండ్ల గ్రామం మాజీ సర్పంచ్ శ్రీమతి రెడ్డి త్రివేణి-తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ చింతల రజిత-లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి ఉల్లందుల పద్మ - ఏకనాథం, ఉత్తర తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు, పోరాండ్ల గ్రామం మాజీ ఉపసర్పంచ్ కిన్నెర సతీష్, నాటక రంగం గురువు పిట్టల సంపత్, కళాకారులు వంగ సుధాకర్, అలివేరి సమ్మిరెడ్డి, సత్రం, సరిత, బొజ్జ రాజయ్య, నీలం భాస్కర్, బొజ్జ పరశు రాములు, బొజ్జ కొమురయ్య, పదాల శ్రీనివాస్, శంకర్, రమేష్, నరసయ్య, రాజయ్య, సంపత్ రావు, నారాయణరావు, రవి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అనుకృష్ణ ఆసుపత్రి యాజమాన్యానికి భారీ జరిమానా

### హాస్పిటల్ రిజిస్ట్రేషన్ 60 రోజులపాటు తాత్కాలికంగా రద్దు




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 07:** అనుకృష్ణ ఆసుపత్రి గడువు ముగిసిన పి సి పి ఎన్ డి టి సర్టిఫికేట్‌తో కొనసాగుతున్న సేవలు

నూతన సర్టిఫికేట్ పొందకుండానే పాత సర్టిఫికేట్ ఆధారంగా సేవలు కొనసాగించారు. తరీఫ్ జాబితా ప్రదర్శించకపోవడం

ప్రజలకు అవసరమైన ధరల జాబితాను బహిరంగ ప్రదర్శించకపోవడం ద్వారా పారదర్శకతకు భంగం కలిగింది.

డాక్టర్ల జాబితాలో తప్పుదోవ పట్టించే సమాచారం ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుల వివరాల్లో అసత్య సమాచారం ఇవ్వడం ద్వారా రోగులను తప్పుదోవ పట్టించారు.

పి సి పి ఎన్ డి టి సర్టిఫికెట్ రెన్యువల్ సంబంధించి తప్పు సమాచారం

సర్టిఫికేట్ రెన్యువల్ పై అసత్యంగా నివేదించడం జరిగింది. అనధికారికంగా అల్ట్రాసౌండ్ యంత్రం వినియోగం%-% రెన్యువల్ లేకుండా అల్ట్రాసౌండ్ యంత్రాన్ని వినియోగించడం ద్వారా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారు.



మరియు పాలీక్లినిక్‌లో అనధికారిక వైద్య ప్రాక్టీస్ %-% సంబంధిత అనుమతులు లేకుండా వైద్య సేవలు అందించారు. మరియు లైసెన్స్ పొందిన పారా మెడికల్ సిబ్బందిని నియమించకపోవడం నందున

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజ్గిరిలోని అనుకృష్ణ హాస్పిటల్ పై తీవ్రమైన చర్యలు తీసుకోబడ్డాయి.

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. సి ఉమా గౌరీ ,

రెవిన్యూశాఖ , పోలీసు అధికారుల సమక్షంలో హాస్పిటల్ లోని ఉల్లంఘనల ఆధారంగా, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు తక్షణ చర్యలు తీసుకోబడ్డాయి.

అనుకృష్ణ ఆసుపత్రి యాజమాన్యానికి

రూ. 5,00,000 జరిమానా విధించబడింది,

అదనంగా, హాస్పిటల్ రిజిస్ట్రేషన్ 60 రోజులపాటు తాత్కాలికంగా రద్దు చేస్తూ మరియు యాజమాన్యం

పై కేసులు నమోదు చేసందుకు ఆదేశాలు. హాస్పిటల్ ప్రాంగణాన్ని తక్షణమే, అనధికార వైద్య పద్ధతులు కొనసాగించకుండా అన్ని వైద్య పరికరాలు మరియు డయగ్నోస్టిక్ ఉపకరణాలు జప్తు చేయబడ్డాయి.

ప్రజల ఆరోగ్య దృష్టిలో ఉంచుకొని ఇట్టి చర్యలు తీసుకున్నాం అని తెలిపారు డా ఉమా గౌరీ

## లస్మక్కపల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

### కాంగ్రెస్ యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 7.** వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామంలో సోమవారం గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ సిసి రోడ్ నిర్మాణం స్మశాన వాటిక వరకు గ్రామ యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సిసి రోడ్డు పనులను టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిధి డెవలపర్స్ అధినేత కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి మాజీ మండల అధ్యక్షులు నల్ల కొండల్ రెడ్డి,మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, నాయకులు దాసారపు లక్ష్మణ్,యువ నాయకులు సతీష్ యాదవ్, విద్యాసాగర్, శ్రవణ్, ఇసాక్ శ్రీను,శ్రీరామ్,వినయ్,సతీష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అందరికి థాంక్స్ ఎమ్మెల్యే రాజా సింగ్

హైదరాబాద్ శ్రీరామనవమిని పురస్కరించుకొని తలపెట్టిన శోభయాత్రకు సహకరించిన పోలీసు , మున్సిపల్ , వాటర్ వర్క్స్ శాఖల అధికారులకు గోశామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ధన్యవాదాలు తెలిపారు. అయితే కొంతమంది పోలీస్ అధికారులు కావాలని రామ భక్తులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. కావాలనే యువతపై లాఠీ ఛార్జ్ చేసి , శోభయాత్రలో అలజడి సృష్టించాలని చూశారన్నారు. తమ శోభయాత్రకు కు పోలీస్ బందోబస్తు అవసరం లేదని ... తమ వాలంటీర్లతో సమర్థవంతంగా నిర్వహించుకునే వాళ్ళమని అన్నారు. రంజాన్ , క్రిస్మస్ పండుగలకు కోట్లాది రూపాయలు ప్రజల డబ్బును ఖర్చుపెడుతున్న ప్రభుత్వానికి , హిందువుల పండుగలకు ఎందుకు ఆంక్షలు విధిస్తున్నారని ప్రశ్నించారు. శోభాయాత్ర లో అత్యుత్సాహంగా ప్రదర్శించిన పోలీసుల ఆధారాలు తన వద్ద ఉన్నాయని... వారిపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని రాజా సింగ్ కోరారు.

# సనత్ నగర్ ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు





**సనత్ నగర్ ( ప్రజాబలం ప్రతినిధి )** ఏప్రిల్ 6 శ్రీ రామ నవమి సందర్భంగా సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ముషీరాబాద్ సర్కిల్ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజల అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పల్లకిని మోసి పల్లకి సేవలో పాల్గొన్నారు.

బన్సీలాల్ పేట డివిజన్ లో..........

బన్సీలాల్ పేట డివిజన్ లోని పద్మారావు నగర్ లో గల పోల్ బాల్ హనుమాన్ టెంపుల్, ముషీరాబాద్ సర్కిల్ లోని శ్రీ సీతారామచంద్ర ఆలయం లలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి పల్లకిని మోసి పల్లకి సేవలో పాల్గొన్నారు. అదేవిధంగా ఐ డి హెచ్ కాలనీ, జయ ప్రకాష్ నగర్, డి క్లాస్, అరుణ్ జ్యోతి కాలనీ కాలనీలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. పూజనల అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కుర్మ హేమలత, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఆలయ ఈఓ సత్యమూర్తి, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, ప్రేమ్ కుమార్, మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాంగోపాల్ పేట డివిజన్ లో.....

రాంగోపాల్ పేట డివిజన్ లోని జీరా కాలనీలోని జై భజరంగ్ దేవాలయం, బాలాజీ దేవాలయం, విక్టోరియా రాణి గంజ్, లలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్ కుమార్, ఆంజనేయులు, వెంకట్ బాబు, మహేష్ యాదవ్, గణేష్, అరుణ్ భట్ తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట డివిజన్ లో.....

బేగం పేట డివిజన్ లోని కేసరి హనుమాన్ దేవాలయం, భగవంతా పూర్ లోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయంలలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పీజీ రోడ్ లోని కృష్ణా నగర్ కాలనీలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. పూజల అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు నరేందర్ రావు, శ్రీహరి, శేఖర్, ఆరీఫ్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమీర్ పేట డివిజన్ లో.....

అమీర్ పేట డివిజన్ లోని ధరం కరం రోడ్, గంగు బాయి బస్తీ, %దీ% టైప్ క్వార్టర్స్ లలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి, డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, సంతోష్ మణి కుమార్, ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ, బలరాం, బాబా తదితరులు పాల్గొన్నారు.

సనత్ నగర్ డివిజన్ లో....

సనత్ నగర్ డివిజన్ లోని సెవెన్ టెంపుల్స్ లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. అదే విధంగా జెక్ కాలనీ, సి టైప్ క్వార్టర్స్, సుందర్ నగర్, ఉదయ్ నగర్ కాలనీ, రవీందర్ నగర్, భగత్ సింగ్ పార్క్ లలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు కర్ణాకర్ రెడ్డి, పియూష్ గుప్తా, భూపాల్ రెడ్డి, జెక్ కాలనీ ప్రతినిధులు సుబ్బరాజు, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో శివుడుని వరుడుగా భావించి తలంబ్రాలు పోసుకున్న జోగినిలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం )** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో వేములవాడ రాజన్నను వరుడుగా భావించి వివాహ మాడడం రాజన్న క్షేత్రంలో ఏండ్లుగా కొనసాగుతున్న ఆనవాయితీ. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవం ఆదివారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన హిజ్రాలు, జోగినీలు శివుడిని వరుడుగా భావించి వివాహం చేసుకున్నారు. మంగళసూత్రం ధరించి తలంబ్రాలు పోసుకుంటూ సంతోషంగా గడిపారు. రాష్ట్రంలో ఏ ఆలయంలో లేని సాంప్రదాయం ఒక్క వేములవాడ రాజన్న సన్నిధిలో మాత్రమే శ్రీరామనవమి సందర్భంగా ప్రతి సంవత్సరం జరిగే ఆచారంగా వస్తుంది. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి రోజు జరిగే సీతారాముల కళ్యాణం లో శివపార్వతులు, హిజ్రాలు, జోగినిలు పాల్గొంటారు. వీరంతా సాంప్రదాయబద్ధంగా పట్టు చీరలు, బంగారు ఆభరణాలు ధరించి, స్త్రీల కంటే అందంగా ముస్తాబై రాజన్న ఆలయంలో కళ్యాణానికి హాజరవుతారు. తమకు తాము శ్రీ రాజరాజేశ్వర స్వామికి భార్యలుగా భావించి వివాహ బంధం లోకి ప్రవేశిస్తారు. నెత్తిన జీలకర్ర బెల్లం, చేతిలో త్రిశూలం, మెడలో మంగళసూత్రం ధరించి, పెళ్లి వేడుకలు జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం. ఈ ప్రక్రియను ఆత్మవివాహంగా పరిగణిస్తారు. ఈ వేడుకల అనంతరం శివపార్వతులు, హిజ్రాలు, జోగిని లు సమాజం భగవంతుని ఆశీస్సులు కోరుకుంటారు. హిజ్రాలను సమాజంలో ఒంటరిగా కాకుండా సమానంగా చూడాలన్నదే దీని సంకేతంగా భావిస్తారు.



## కమనీయం, రమణీయం, రాములోరి కళ్యాణం.

### రాజన్న ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ప్రసిద్ధ శైవక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. వేడుకలలో భాగంగా ఆదివారం ఉదయం 11:55 నిమిషాలకు అభిజిత్తు లగ్న సుముహూర్తాన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య కళ్యాణ క్రతువులు ఆలయ అర్చకులు ఈశ్వరి గారి సురేష్, చంద్రగిరి శరత్, గోపన్న గారి చందు, గణేష్, రాజు, ఘర్షకుర్తి శ్రీధర్ల బృందం చేతుల మీదుగా నిర్వహించగా రాచకొండ భాను - అనురాధ దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించారు. వేడుకలలో భాగంగా కళ్యాణం అనంతరం పూర్ణాహుతి నిర్వహించి, సాయంత్రం రథోత్సవం, రాత్రి డోలోత్సవం ( వసంతోత్సవం ) నిర్వహించనున్నారు. శ్రీసీతారాముల కళ్యాణ వేడుకలలో భాగంగా ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర ప్రభుత్వం తరపున వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మున్సిపల్ కార్యాలయం తరపున కమిషనర్ అన్వేష్ కార్యాలయ అధికారులు సిబ్బందితో కలిసి పట్టు వస్త్రాలు సమర్పించారు. అట్లాగే కేంద్ర ప్రభుత్వం తరపున కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక బిజెపి నాయకులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.



ఆలయంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి మూలమూర్తి కళ్యాణం నిర్వహించిన అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి వారాల ఉత్సవమూర్తులను ఆలయ వెనుక భాగంలోని చైర్మన్ గెస్ట్ హౌస్ వద్ద అందంగా అలంకరించిన కళ్యాణ వేదికపై కళ్యాణాన్ని అర్చకులు, వేద పండితులు, అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో శివపార్వతులు, జోగినిలు, హిజ్రాలు, సుదూర ప్రాంతాల నుండి భక్తులు, వేములవాడ పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో హాజరైనారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా వేసవి నేపథ్యంలో త్రాగునీరు, మజ్జిగ, అరటి పండ్లు అందజేశారు. కళ్యాణం అనంతరం ఆలయ పార్కింగ్ ప్రదేశంలో దేవస్థానం తరపున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సుమారుగా 50వేల మంది భక్తులు హాజరైనట్లు రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు.


## బంగారం స్మగ్లింగ్ కేసులో జోగాపూర్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు రిమాండ్.

### సంచలనం సృష్టించిన బంగారం స్మగ్లింగ్ కేసులో ఇద్దరు వ్యక్తులను రిమాండ్ కు తరలించగా మరో ఇద్దరు పరారీ. పట్టణ పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశంలో అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన రుద్ర రాంప్రసాద్ అనునతడు సౌదీలో తక్కువ ధరకు నాణ్యమైన బంగారం వస్తుందని, సౌదీలో పనిచేసే తన బావ అయిన రవీందర్ కు చెప్పగా అతను రాంప్రసాద్ వద్ద 35 లక్షల రూపాయలు తీసుకొని 40 తులాల బంగారాన్ని కొని ఇండియాకు పంపిస్తానని చూడగా, అట్టి విషయం తెలుసుకున్న రవీందర్ వద్ద పనిచేసే కాల్వ వెంకటేష్, తొంటి బీరయ్య మరియు గడ్డం అనిల్, ఇండియాలో ఉండే ఏనుగుల నాగ రాజు ని వారు ఎలాగైనా అట్టి 40 తులాల బంగారాన్ని కాజేయాలని ఉద్దేశంతో మేము ఇండియాకు వెళ్తున్నాం అని, అట్టి నలభై తులాల బంగారాన్ని రుద్రా రామ్ ప్రసాద్ కు అప్పజెప్తామని, రవీందర్ ను నమ్మించగా, రవీందర్ వారి మాటలను నమ్మి తేదీ 26-03-2025 రోజున సౌదీ నుండి బీరయ్య మరియు అనిలతో ఇండియాకు పంపగా, శంషాబాద్ ఎయిర్పోర్ట్కు వచ్చిన తర్వాత నిందితులైన బీరయ్య, అనిల్, మరియు నాగరాజు ముందస్తు పథకం ప్రకారం శంషాబాద్ ఎయిర్ పోర్టులో రుద్ర రాంప్రసాద్ పంపించిన వ్యక్తి అయినా సంతోష్ కు బంగారం ఇవ్వకుండా, అతనిని మాటలతో మభ్యపెట్టి, అట్టి 40 తులాల బంగారం ఉన్న బ్యాగును, ముగ్గురు నిందితులైన తొంటి బీరయ్య, గడ్డం అనిల్, ఏనుగుల నాగరాజు అను వారు అట్టి బంగారం ఉన్న బ్యాగును వేరే కారులో వేసుకొని అక్కడి నుండి వెళ్ళి పోయినారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినమని అందులో భాగంగా తొంటి బీరయ్య, గడ్డం అనీలను రిమాండ్కు పంపించామని, పరారీలో ఉన్న మిగతా ఇద్దరు గురించి కాలుస్తున్నామని వేములవాడ పట్టణ అడిషనల్ ఎస్పీ శేషాద్రి రెడ్డి తెలిపారు.

## తెలంగాణ పిఏసిఎస్/ఎఫ్ ఎస్ సిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ పోల్సాని విష్ణువర్ధన్ రావు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 07 :** మంచిర్యాల జిల్లా నూతన పాలకవర్గం ఎన్నిక జిల్లా అధ్యక్షుడు కావటి రాజన్న
జనరల్ సెక్రటరీ పోల్సాని విష్ణువర్ధన్ రావు.గౌరవ అధ్యక్షులు పెంట సత్యనారాయణ ఉపాధ్యక్షులు మచ్చ మధుకర్,కోశాధికారి తంగళ్లపల్లి శ్రీనివాస్,ప్రచార కార్యదర్శి దోసారపు వినయ్,పెరక లక్ష్మణ్
తాటికొండ రవి,ముఖ్య సలహాదారులు రత్న లక్ష్మారెడ్డి,సీపతి రాజిరెడ్డి
కొప్పర్తి వెంకటస్వామి
డైరెక్టర్ అరిషణపెల్లి భూమన్న,పెరం వెంకటేష్, భుక్య రాజు నాయక్,ముడిమడుగుల అనిల్ కుమార్,నేరెళ్ల సుధాకర్, సీపతి రమేష్,డీటి అర్జున్ కుమార్,సజ్జనపు రాజశేఖర్,చిర్ర శ్రీనివాస్,కుంట అంజన్న, తదితరులు ఉన్నారు.

## ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలి

## మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 07:** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (82 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజాభవన్ నుండి ఆన్ లైన్ లో వచ్చిన దరఖాస్తులను త్రిప్పి పంపే సందర్భంలో ఎందుకు త్రిప్పి పంపుతున్నారో వివరంగా సమాచారమిస్తూ దరఖాస్తుదారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొర్విచెల్మలో శ్రీసీతా రాముల కళ్యాణం వేడుకలు




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 07 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలోని శ్రీ సీతా రాముల కళ్యాణం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు మాట్లాడుతూ...శ్రీ సీతా రాముల కళ్యాణం సందర్భంగా ముందు రోజున పాల పోరుక కార్యక్రమం చెయ్యటం జరిగింది,కళ్యాణం రోజున రోజు వారిగా హనుమాన్ గుడి వద్ద పుజాలు చేసి,శ్రీ సీతా రాముల గుడి వద్ద నుండి హనుమాన్ మాలధారణ భక్తులు,గ్రామంలో ప్రజలు,చిన్న పెద్ద తేడా లేకుండా అధిక సంఖ్యలో బయలుదేరి గోపతి తిరుపతి ఇంటి నుండి శ్రీ రాముడు,లక్ష్మణుడు,ఆంజనేయ స్వామి ప్రతిమలను,మరియు సుద్దపల్లి వేంకటేశ్వర్లు నుండి ఇంటి సీతా ప్రతిమలను ను, తలంబ్రాలు,పుస్తెలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆట పాటలతో శ్రీ సీతా రాముల గుడి వద్దకు తీసుకెళ్లి,శ్రీ సీతా రాముల కళ్యాణం కళ్యాణంలో భాగంగా వరుడు సైడ్ గోపతి కవిత తిరుపతి,వధువు సైడ్ సుద్దపల్లి పావని వేంకటేశ్వర్లు,హనుమాన్ మాలధారణ స్వాములు గ్రామంలో భక్తులు కలిసి కళ్యాణం ఘనంగా జరిపించడం జరిగింది,అనంతరం కళ్యాణం వచ్చిన భక్తులు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సాయంత్రం హనుమాన్ మాలధారణ భక్తులుతో, గ్రామంలో ప్రజలతో శ్రీ సీతా రాముల కళ్యాణం సందర్భంగా శోభ యాత్ర ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లో గ్రామంలోని చిన్న పెద్ద తేడా లేకుండా అధిక సంఖ్యలో భక్తులు,హనుమాన్ మాలధారణ భక్తులు,పాల్గొనడం జరిగింది.






## లక్షెట్టిపేట ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గోపతి సురేష్

**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 07 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట ఎస్సైగా గోపతి సురేష్ సోమవారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంతకాలం ఎస్సైగా పనిచేసిన సతీష్ కొమురంభీం అసిఫాబాద్ జిల్లాకు బదిలికావడంతో ఆయన స్థానంలో హాజీపూర్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సురేష్ బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు ..



**కూకట్పల్లి (ప్రజాబలం )ఏప్రిల్ 08:** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో బాలనగర్ డివిజన్ ఇందిరానగర్ కాలనీకి సంబంధించి కాంగ్రెస్ నాయకులు పుట్టపాగ మధు, బాలరాజు, కురుమయ్య సహా 50 మంది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బి ఆర్ఎస్ నాయకుడు గిరి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గాన్ని గత పది సంవత్సరాల్లో ఎంతో ఆదర్శంగా తీర్చిదిద్దారని ఇందిరానగర్ కాలనీ ఒకప్పుడు ఎలా ఉండిందో ఇప్పుడు ఎలా ఉందో కళ్ళ ముందు కనిపిస్తుందని దీనంతటికి కారణం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషి అని అన్నారు.. రోడ్లు, డ్రైనేజ్ విద్యుత్, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలకు నేడు ఎక్కడ ఇబ్బంది లేకుండా ఆయన ఆధ్వర్యంలోనే కాలనీ ని అభివృద్ధి చేశారని అంతేకాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలతో ఆదుకున్నారని నేడు జరుగుతున్న కాంగ్రెస్ పరిపాలన తీరు చూసి ప్రజలు విసుగెత్తిపోయారని అందుకే అభివృద్ధికి పట్టం కట్టాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని నిర్ణయించుకున్నామని తెలిపారు...

## ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలి: కమిషనర్ ఇలంబర్తి

### జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 120 ఆర్జీలు



**ఛార్మీనార్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, ఏప్రిల్ 07: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన విన్నపాల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అధికారులకు సూచించారు.

సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ నగరం నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి విన్నపాలు స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించి అక్కడిక్కడే పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కమిషనర్ ఇల్లంబర్తి మాట్లాడుతూ... నగర ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలన్నారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, సమస్య పరిష్కారం కానట్లయితే అందుకు గల కారణాలను స్పష్టంగా వారికి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 41 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 19, ట్యాక్స్ సెక్షన్ 5, ఇంజనీరింగ్ విభాగం , అడ్మినిస్ట్రేషన్, ఎస్టేట్స్, విజిలెన్స్, వెటర్నరీ, ఫైనాన్స్, హౌసింగ్ విభాగాలకు ఒకటి చొప్పున, ల్యాండ్ అక్విజిషన్,స్పోర్ట్స్ విభాగాలకు మూడు చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 4 ఫిర్యాదులు అందాయి.

జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 79 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 38, సికింద్రాబాద్ జోన్ లో 13, శేరిలింగంపల్లి జోన్ లో 13, ఎల్బీనగర్ జోన్ లో 10, ఖైరతాబాద్ జోన్ లో ఒకటి,చార్మినార్ జోన్ లో 4, ఆర్జీలు అందాయి.

ప్రజావాణి కార్యక్రమంలో

అడిషనల్ కమిషనర్లు

శివకుమార్ నాయుడు, వేణుగోపాల్, రఘు ప్రసాద్, చంద్రకాంత్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, గీతా రాధిక, అడిషనల్ సి సీ పీ , ప్రదీప్, వాటర్ వర్క్స్ జిఎం సాయి రమణ, డిప్యూటీ సి ఈ లు పనస రెడ్డి సంపద చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్, వాల్యూయేషన్ అధికారి మహేష్ కులకర్ణి, యు బి డీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## జానకి రామచంద్రస్వాముల కళ్యాణ మహోత్సవం



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 6 ఏప్రిల్ 2025** శాలివాహన శకం 1947 శ్రీ విశ్వావసు నామ సంవత్సరం చైత్ర శుద్ధ నవమి రోజున జానకి రామచంద్ర స్వాముల కళ్యాణ మహోత్సవ శుభ సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర యువ నాయకుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోల్ల కార్తీక్ రెడ్డి మరియు మణికొండ స్థానిక నాయకులు అందరూ కలసి కట్టుగా బయలుదేరి స్కైలా అపార్ట్మెంట్ లో జరిగిన కళ్యాణ మహోత్సవమునకు హాజరై తదనంతరం వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అలకాపుర్ రోడ్డు నంబర్ 25 లోనీ ఎం.జి పార్క్ లో, తిరుమల హిల్స్ గోల్డెన్ టెంపుల్ లో, పైప్ లైన్ రోడ్డు మణికొండ క్వార్టర్స్ హనుమాన్ దేవాలయంలో, ఎంప్లాయిస్ కాలనీ కమ్యూనిటి హాల్ లో, అంజలీ గార్డెన్ ఆంజనేయ స్వామి ఆలయంలో, పంచవటి కాలనీ శ్రీ సీత రామాలయ స్వామి దేవాలయంలో, ఎల్.ఐ.సీ కాలనీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం తది తర దేవాలయాలకు వెళ్ళి ఆ సీతా సమేత కోదండ రాముని ఆశీర్వాదములు పొందడం జరిగినది, ఇట్టి శుభకర కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, రూపా రెడ్డి, అందె లక్ష్మణ్ రావు,ముత్తంగి లక్ష్మయ్య, సంగం శ్రీకాంత్, రామసుబ్బా రెడ్డి, కిరణ్ యాలాల, రాజేంద్ర ప్రసాద్, విజయలక్ష్మి, బుద్ధోలు బాబు, భాను చందర్, సుమనళిని, మహేందర్, బొడ్డు శ్రీధర్, తిరుపతి, మనేష్, శేఖర్, బిందు, సాగర్ తది తరులు పాల్గొన్నారు.





## రాజన్న ఆలయ ఈవో కు ఉద్యోగుల యూనియన్ ఘన సన్మానం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామనవమి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా పూర్తి అయిన సందర్భంగా సోమవారం రోజున ఆలయ ఉద్యోగుల యూనియన్ తరపున రాజన్న ఆలయ ఈవో కే.వినోద్ రెడ్డికి శాలువాలతో సత్కరించి, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు జయకుమారి, శ్రావణ్ కుమార్, అశోక్, ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య, శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్లకు పురాణం వంశీ, బొడుసు మహేష్, లతా దేవి, మమతలతో పాటుగా ప్రధానార్చకులు మామిడిపల్లి రాములు, చంద్రగిరి శరత్, గోపన్నగారి రఘు గౌతమ్, కూరగాయల శ్రీనివాస్, మరియు సుశీల్ పెంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది

## అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి



అందోల్ నియోజకవర్గం ఏప్రిల్ 7 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా: అందోల్ నియోజకవర్గం లోని అల్లాదుర్గం మండల పరిధిలో గల సీతానగర్ గ్రామంలో అల్లాదుర్గం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి, ఆధ్వర్యంలో సన్నరేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని, దారిద్ర రేఖకు దిగిన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అయ్యిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గౌరవనీయులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, వీరి ఆదేశానుసారం ఈరోజు అల్లాదుర్గం మండలం సీతానగర్ గ్రామంలో ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత, డీలర్ బేతాయ, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగయ్య, నాయకులు హనుమయ్య, చెన్ను ప్రవీణ్, సాయిలు, సంతు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.....



నాగార్జునసాగర్ ప్రజాబలం ప్రతినిధి:నాగార్జునసాగర్ అనుముల మండలంలోని చింతగూడెం గ్రామంలో సన్న బియ్యం కార్యక్రమాన్ని పురస్కరించుకొని సన్న బియ్యం తీసుకున్న లబ్ధిదారుని ఇంట్లో మరియు గ్రామ ప్రజలతో కలసి భోజనం చేసిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయం - ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



తాండూరు ప్రజాబల ప్రతినిధి:యాలాల్ మండలం గిరిజాపూర్ గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా పేదలకు అందించే ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరై, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

అనంతరం గ్రామ దేవతను దర్శించుకున్న ఎమ్మెల్యే బీఎంఆర్

## వికలాంగుడికి మోటార్ సైకిల్ అందజేసిన చెన్నమనేని శ్రీ కుమార్



కొనరావుపేట ఏప్రిల్ -07 (ప్రజాబలం దినపత్రిక )కొనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన బాదినేని శ్రీనివాస్ నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగుడు కావడంతో అతనికి అండగా నేనున్నానంటూ కోనరావుపేట మండల మాజీ జెడ్పిటిసి చిన్నమనేని శ్రీ కుమార్ నిలిచారు. వికలాంగుడైన శ్రీనివాస్ కి మూడు చక్రాల మోటర్ సైకిల్ ని అందజేశారు. ఈ సందర్భంగా చిన్నమనేని శ్రీ కుమార్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబీకుడైన శ్రీనివాస్ కి ఒక కుమారుడు అలాగే ముగ్గురు ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేసి ఇంకా కష్టపడుతూ హోటల్ నడిపించుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నాడని వికలాంగుడైన అతను మనోధైర్యాన్ని కోల్పోకుండా పని చేసుకుంటున్నాడని ఈ విధంగా సహాయం చేయడం నా అదృష్టమని చిన్నమనేని కుటుంబానికి సుద్దాల గ్రామంతో నాకు పేగు బంధం ఉందని వారన్నారు. శ్రీనివాస్ కుటుంబానికి సహాయం చేసినందుకు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు యువకులు శ్రీ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## కంటి వైద్య పరీక్షలు ప్రతి చిన్నారులకు చేయాలి. కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.

## అంగన్వాడీ కేంద్రాల్లో చదివే విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం ప్రారంభం.





వేములవాడ/ తంగళ్ళపల్లి, ( ప్రజాబలం ), ఏప్రిల్ 7వ తేదీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అంగన్వాడి కేంద్రాలలో చదివే ప్రతి చిన్నారికి కంటి వైద్య పరీక్షలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. బ్లైండ్ నెస్ ప్రివెన్షన్ వీక్ అంధత్వ నివారణ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో 06 నెలల నుంచి06 సంవత్సరాల లోపు పిల్లలందరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం లోని బస్వాపూర్ గ్రామంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరై ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లోని విద్యార్థులకు ప్రణాళిక ప్రకారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఏమైనా లోపాలు గుర్తించిన పిల్లలకు మందులు అందజేయాలని సూచించారు. ఎక్కువ ఇబ్బంది పడే విద్యార్థులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందించాలని తెలిపారు.

రిజిస్టర్ల పరిశీలన..

తంగళ్ళపల్లి మండలంలోని బస్వాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం, పాఠాలు బోధిస్తున్న తీరు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి రజిత, వైద్యులు నయి మజాహ, సంపత్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళోత్సవం వేడుకలు

## -ఆట పాటలతో అలరించిన కళాకారులు



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 7: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శిఖర ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పట్టణంలోని యాపల్ ఏరియాలో గల శ్రీ కోదండ రామాలయం ఆవరణలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళోత్సవం - 2025 కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులను అలరించింది. ముందుగా అతిథులంతా కలిసి నటరాజ విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిఖర ఆర్ట్స్ అధినేత, తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పులేటి నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్ మాట్లాడుతూ శ్రీరామ నవమిని పురస్కరించుకొని ప్రతి ఏటా ఇలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. మట్టిలో మాణిక్యాల్లాంటి కళాకారులు మందమర్రి లో ఉన్నారని వీరంతా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కళాకారులకు ప్రభుత్వ పరంగా సహాయం అందించేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను శ్రీ రాముడి భక్తి గీతంతో ప్రముఖ గాయకుడు బాలు ప్రారంభించగా కోల్ ఇండియా కళాకారుడు సాధనవేణి ప్రభాకర్ ఆర్కెస్ట్రా బృందం పాటలు, శ్రీ సాయి నాట్య కళానిలయం అశ్విని బృందం, ఆసం కళ్యాణ్ బృందం, ఏబిసిడి డాన్స్ అకాడమీ, యూట్యూబర్ సమీరా



బృందం కళాకారులు పూసాల బృంద, బుక్యా హరిత, ప్రదర్శించిన జానపద నృత్యాలు, శాస్త్రీయ నృత్యాలు ప్రేక్షకులను అమితంగా అలరించాయి. జబర్దస్త్ ఫేమ్ ప్రముఖ మిమిక్రి కళాకారుడు గౌరేష్ చేసిన మిమిక్రీ ప్రేక్షకులను అలరించింది. అనంతరం కళాకారులను నిర్వాహకులను కమిటీ సభ్యులు శాలువలతో సత్కరించి మెమోంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ నెరువట్ల రాజలింగు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సకినాల శంకర్, మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంద తిరుమలరెడ్డి, యువ నాయకుడు రాయబారపు కిరణ్, శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటి గౌరవ అధ్యక్షుడు బొద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, అద్యక్షుడు సంగార్తి సంతోష్, సీనియర్ కళాకారులు రాకం సంతోష్, కొండపర్తి సది, ఎర్రవేణి రమేష్ , అంతరుపుల మధు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి, కుమారుడు, రుద్రంగి గ్రామంలో ఇద్దరూ మృతి.

## అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు.





వేములవాడ/ రుద్రంగి, ( ప్రజాబలం ), రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన కాదాసు పుష్పలత(35) నాలుగవ తేదీ శుక్రవారం రోజున ఇంట్లో చపాతీలు చేసి ఆమె కొడుకు కాదాసు నిహాల్ తేజ్ (6) తో కలిసి ఇద్దరు తిన్నారు. అదే రోజు రాత్రి 1:00 సమయంలో నిహాల్ తేజ్ కు వాంతులు అవ్వగా దగ్గరలో ఉన్న ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు తీసుకువెళ్లారు. రాత్రి రెండు గంటల ప్రాంతంలో మృతురాలు పుష్పలతకు వాంతులు కాగా గ్రామంలోని ఆర్ఎంపీ వద్ద చికిత్స తీసుకున్నారు. మరుసటి రోజు మృతుడు నిహాల్ తేజ్ కు ఫిట్స్ రాగా చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు మృతురాలతో కలిసి కోరుట్ల పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి అక్కడనుండి జగిత్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రికి, అక్కడనుండి మెరుగైన చికిత్స కొరకు కరీంనగర్ స్టార్ హాస్పిటల్ కు తరలించగా పరిస్థితి విషమించడంతో మృతుడు నిహాల్ తేజ్ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించడం జరిగింది. చికిత్స పొందుతూ నిహాల్ తేజ్ 7-04-2025 అర్ధరాత్రి 12:15 నిమిషాలకు మృతి చెందాడు. అలాగే మృతురాలు కాదాసు పుష్పలత పరిస్థితి విషమించడంతో 5-4-2025 రోజున రాత్రి11:30 నిమిషాల ప్రాంతంలో కరీంనగర్ లోని సన్ రైజ్ హాస్పిటల్ నందు చేర్పించడం జరిగింది. చికిత్స పొందుతూ పుష్పలత తేదీ 6-4-2025 రోజున సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో మృతి చెందినది. మృతుల మరణం పైన అనుమానం ఉన్నదని మృతురాలి అన్న అయినా పాలెం శ్రీనివాస్, గ్రామం కమ్మర్పల్లి ఇచ్చిన ఫిర్యాదుపై అనుమానాస్పద మరణముగా కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నామని రుద్రంగి ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com